WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
శనివారం, 24 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 145
పేజీలు: 08 | వెల: రూ.2:00



## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

**సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు**

హైదరాబాద్,మే23(సాక్ష్యం): 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ

మిగతా 2 లో..



## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

**రేవంత్ బండారం బట్టబయలైందన్న కెటిఆర్**

హైదరాబాద్,మే 23(సాక్ష్యం): నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి

మిగతా 2 లో..



'రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రైతు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచాం. భూమిలేని పేదలకూ భరోసా అందిస్తున్నాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులను అందించి వారిని ప్రోత్సహిస్తున్నాం. ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టాలనే కార్యాచరణతో ముందుకెళ్తున్నాం' - రేవంత్ రెడ్డి

# రైతు సంక్షేమమే ధ్యేయం

- రైతు భరోసాను రూ.12 వేలకు పెంచాం
- భూమిలేని పేదలకూ భరోసా అందిస్తున్నాం
- పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం
- ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అందరినీ కలుపుకుని పోతా
- రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా
- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి



సంగారెడ్డి,మే 23(సాక్ష్యం): ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను

మిగతా 2 లో..

## రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన

**నేటి నీతిఆయోగ్ భేటీలో పాల్గొననున్న సీఎం**

హైదరాబాద్,మే 23(సాక్ష్యం): నేడు ఢిల్లీలో జరిగే నీతిఆయోగ్ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. 2018 తర్వాత రాష్ట్ర సీఎం ఈ భేటీకి హాజరుకానుండగా 2047 నాటికి తెలంగాణ సాధించాలనుకున్న లక్ష్యాలు అందుకు అనుసరించే పాలసీలు, సుపరిపాలన విధానాలపై ప్రత్యేక నివేదిక సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సీఎం చొరవ వల్లే రాష్ట్రానికి ఐపీఎస్‌ల సంఖ్య పెంచడం సహా ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం మంజూరు చేసిందని ప్రభుత్వం వెల్లడించింది. ఢిల్లీలో శనివారం జరిగే నీతిఅయోగ్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. ప్రగతి మైదాన్‌లోని

మిగతా 2 లో..

# కేసీఆర్ దేవుడు..

- కానీ ఆయన చుట్టూ దెయ్యాలున్నాయి
- పార్టీలో కొంత మంది కోవర్టులున్నారు
- లేఖ రాసిన మాట వాస్తవమే..
- లేఖ రాయడంలో వ్యక్తిగత ఏజెండా లేదు
- ఎయిర్ పోర్టులో కవిత సంచలన వ్యాఖ్యలు
- ఎమ్మెల్సీ కవిత టార్గెట్ ఎవరు?

హైదరాబాద్,మే 23(సాక్ష్యం): కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దేవుడని ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్నారు. కేసీఆర్ కు రెండు వారాల కిందట లేఖ రాసిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. లేఖ రాయడంలో వ్యక్తిగత ఏజెండా లేదని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయాలే చెప్పానన్నారు. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటకు వచ్చిందో తెలియదన్నారు.

మిగతా 2 లో..



## బెట్టింగ్ యాప్స్ నిషేధించండి

**సుప్రీంకోర్టులో కేఏ పాల్ పిటిషన్**

**కేంద్రానికి సుప్రీం నోటీసులు జారీ**

న్యూఢిల్లీ,మే 23(సాక్ష్యం): అన్ని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై నిషేధం విధించాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్

మిగతా 3 లో..



# కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా?

- తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్
- పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం
- తప్పుచేయకుంటే విచారణకు రావాలి
- భారాస తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,మే 23(సాక్ష్యం): కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే

మిగతా 3 లో..

## సివిల్స్ సప్లై భవనం తెలంగాణకే..

- తెలుగు రాష్ట్రాల కుదిరిన ఒప్పందం!
- ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నాదెండ్ల భేటీ
- ధాన్యం అక్రమ రవాణా కట్టడిపై చర్చ

హైదరాబాద్,మే 23(సాక్ష్యం): హైదరాబాద్‌లోని సివిల్స్ సప్లై భవనాన్ని పూర్తి స్థాయిలో తెలంగాణకు అప్పగించేందుకు ఇరురాష్ట్రాలు నిర్ణయించాయి. ఎర్రమంజిల్ పౌరసరఫరాల

మిగతా 3 లో..

## రష్యాకు భారత ఎంపీల బృందం

- కనిమొళి సారథ్యంలో మాస్కో చేరిక
- మధ్యలో డ్రోన్ దాడులతో విమానానికి అంతరాయం



న్యూఢిల్లీ,మే 23(సాక్ష్యం): భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత

మిగతా 3 లో..

# కవిత లేఖపై స్పందించాల్సిన అవసరం లేదు

- డాడీ.. డాటర్ వ్యవహారంతో మాకేం పని?
- కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా
- కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్
- కవిత లేఖ డ్రామా వెనుక రేవంత్ : రఘునందన రావు




హైదరాబాద్,మే 23(సాక్ష్యం): కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు. ఇకపోతే సైనికులను

మిగతా 2 లో..

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

## దేశవ్యాప్తంగా 257 కోవిడ్ యాక్టివ్ కేసులు
## ఢిల్లీలో ఒకే రోజులో 23 కొవిడ్ కేసులు

- ఢిల్లీ వైద్య ఆరోగ్యశాఖ అత్యవసర భేటీ
- మాస్కులు తప్పనిసరిగా ధరించాలని సూచన
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక
- బెంగుళూరులోనూ కరోనా కలకలం
- తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్



న్యూఢిల్లీ,మే 23(సాక్ష్యం): దేశ రాజధాని ఢిల్లీలో కరోనా వైరస్ మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. ఢిల్లీలో ఒకే రోజులో 23 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదుకావటం కలకలం రేపుతోంది. దీంతో ఢిల్లీ వైద్య ఆరోగ్యశాఖ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 257 కోవిడ్ యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అయితే కరోనా కేసుల పట్ల ఎటువంటి ఆందోళన చెందాల్సిన

మిగతా 3 లో..

# సంపాదకీయం

### చిన్న గల్లీలు.. పెద్ద ప్రమాదాలు!

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టేకంటే.. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలు నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ సిలిండర్లు, ప్లాస్టిక్ సామాన్ల గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్ ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది.ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది రాకపోతే కూడా చేసేది ఇరుకు మెట్లు చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్తులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడ్ పడితే ఏసీలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడంతో చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాల్లో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది.ఇది నివాస, వాణిజ్య స్థలాలు కలిసి ఉండటంలో పదార్థాలను మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైపులైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించుకోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండ రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది.ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి.విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అవసరమైతే డెమో నిర్వహించాలి. నిరంతరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహనను పెంచాలి.

# కేసీఆర్ దేవుడు..



మొదటిపేజీ తరువాయి..

అది పెద్ద కుట్ర అని.. పార్టీలో ఉన్న కోవర్టుల వల్లనే ఇలా బయటకు వచ్చిందన్నారు. కేసీఆర్‌కు తాను ఎప్పుడూ లేఖలు రాస్తూంటానన్నారు. పాజిటివ్, నెగటివ్ ఎప్పుడూ లెటర్స్ రాస్తుంటానని తెలిపారు. దాన్ని ఎవరూ లీక్ చేశారో తెలియదని.. కేసీఆర్ కూతుర్ని నా లేఖకే ప్రైవసీ లేదని.. ఎవరు లీక్ చేశారనే విషయం బయటకు రావాలన్నారు. నా లెటర్ పట్టుకుని కాంగ్రెస్, బీజేపీ పండగ చేసుకుంటున్నాయ్..నా నాయకుడు కేసీఆర్ – ఆయన నాయకత్వంలోనే బీఆర్ఎస్ ముందుకెళ్తుందిని తెలిపారు. కోవర్టులను పక్కకు జరుపుకుని ముందుకెళ్లాలని సూచించారు. కవిత రాక గురించి విస్తృత ప్రచారం జరగడంతో ఎయిర్ పోర్టుకు తెలంగాణ జాగృతికి చెందిన నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సారి వారు మొత్తం తెలంగాణ జాగృతి రంగు అయిన నీలి రంగు బ్యానర్లను వెంట తెచ్చుకున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి వారి పేర్లు , ఫోటోలను తమ బ్యానర్ల మీద కనిపించనివ్వలేదు. సామాజిక తెలంగాణ కోసం ప్రయత్నిస్తున్న కవిత అనే పోస్టర్లు హైలెట్ అయ్యాయి. కవితకు ఇలా సామాజిక తెలంగాణ పేరుతో స్వాగతం చెప్పడానికి ముందుగానే ఏర్పాట్లు చేసుకున్నారు. సొంతపార్టీ అంశంపై కవిత స్పష్టత ఇవ్వలేదు కానీ.. పార్టీలో కోవర్టులున్నామని ముఖ్యంగా కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పడం వెనుక కవిత అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. కేసీఆర్ చుట్టూ ఉన్న వారు తనను కలవనివ్వకపోవడమో.. లేకపోతే తన గురించి లేనిపోనివి చెప్పి ప్రాధాన్యత లేకుండా చేయడమో చేశారని కవిత భావిస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ దెయ్యాలు ఎవరు అన్నది సస్పెన్స్ గా మారింది. కేసీఆర్ చుట్టూ ఉండేవారు అత్యంత సన్నిహితులే అయి ఉంటారు. కేసీఆర్ దగ్గరకు నేరుగా యాక్సెస్ ఉండే లీడర్లు కొంత మంది ఉంటారు. వారిలో కేటీఆర్,హరీష్ రావుతో పాటు కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి వంటి వారు ఉంటారు. వీరినే దయ్యాలుగా చెబుతున్నారా అన్న సందేహాలు పార్టీ నేతలు వస్తున్నాయి. లేఖ బయటకు రావడం వల్ల పార్టీకి డ్యామేజ్ జరుగుతుంది. ఇప్పుడు లేఖ ఎందుకు.. ఎలా బయటకు వచ్చిందో చెప్పాలని కవిత డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ ఈ లేఖ బయటకు రావడమే కాదు.. కవితనే లీక్ చేశారన్న అభిప్రాయంలో ఉన్నారు. కానీ ఆ లీక్ పార్టీలోని కోవర్టుల పనేనని కవిత అంటున్నారు. తానే లేఖ రాశానని కవిత స్పష్టంగా ఒప్పుకున్నారు. పైగా అందులో పర్సనల్ ఏమీ లేదని కూడా వాదించారు.తాను లేఖ రాయడంలో తప్పు లేదని కానీ.. ఆ లేఖ బయటకు రావడంపైనే కవిత ఆగ్రహం కనిపిస్తోంది. గతంలో కూడా లేఖలు రాశానని అవి బయటకు రాలేదని..ఇప్పుడే ఎందుకు బయటకు వచ్చాయని ఆమె సందేహం. పరిస్థితి చూస్తూంటే.. ఈ లేఖ వివాదం బీఆర్ఎస్‌లలో చిచ్చు పెట్టేలానే ఉంది. కేసీఆర్ ఈ దెయ్యాలను దూరం పెట్టకపోతే కవిత పార్టీకి మరింత దూరంగా జరిగే అవకాశం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. కాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీలో కేడర్‌కు అందుబాటులో ఉండటం లేదు అనేది ఇప్పటి వరకు ప్రతిపక్షాలు చేస్తూ వచ్చిన ఆరోపణ. కానీ తాను రాసిన లేఖలో ఇదే విషయాన్ని ప్రముకంగా ప్రస్తావించారు కవిత. కొందరికే దర్శన భాగ్యం కలుగుతుందని కూడా అన్నారు. ఆ లెక్కన ఆయన్ని రెగ్యులర్‌గా కలిసేది కొందరే అనే విషయాన్ని స్పష్టం చేశారు. అమెరికా నుంచి వచ్చిన కవిత మాట్లాడుతూ... పార్టీలో దెయ్యాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. కోవార్టులతో ప్రమాదం ఉందని తెలిపారు. కేసీఆర్ కుమార్తె లేఖే లీక్ అయింది అంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని ఘాటుగా బదులిచ్చారు. అంటే కేసీఆర్‌తో రెగ్యులర్‌గా ఉన్న వాళ్లే ఆ పని చేసి ఉంటారని కవిత అనుమానం. ఈ అనుమానం చాలా దూరం వెళ్తుంది. ఇందులో చాలా పెద్ద పేర్లు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కేసీఆర్‌తో నిత్యం ఉండే వ్యక్తులు ఇందులో ఉన్నట్టు కవిత వర్గం ప్రచారం చేస్తోంది. సాధారణంగా ప్రాంతీయ పార్టీల్లో చీమ చిటుక్కుమన్నా సరే అధినేతకు, తర్వాత నెంబర్ 2 పొజిషన్‌లో ఉన్న వ్యక్తులకు తెలుస్తుంది. ఇప్పుడు కవిత లెటర్ లీకు వారెవరికీ తెలియకుండా జరిగిందా అనే అనుమానం చాలా మందిలో కలుగుతుంది. అలా అయి ఉంటే ఈపాటికే అలాంటి వ్యక్తులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొనే వాళ్లు. ఎందుకంటే ఇక్కడ టార్గెట్ అయింది అధినేత కేసీఆర్ కుమార్తె. కానీ ఇంత వరకు పార్టీలో అలాంటి వాసనలేవీ లేవు. ఈ విషయంలో పార్టీ చాలా సైలెంట్‌గా ఉంది. కవితను టార్గెట్ చేయాలని అనుకునే వాళ్లు ఇలా చేసి ఉంటారనే సందేహం చాలా మందిలో ఉంది. అలాంటిదేమీ జరగలేదనే క్లారిటీ ఇవ్వాల్సింది ఒక్క పార్టీ ఇద్దరే ఇద్దరు. వాళ్లే కేసీఆర్, కేటీఆర్. మిగతావాళ్లు ఇచ్చినా వాదనకు నిలబడదు. అందుకే కచ్చితంగా కేసిఆర్‌కు అత్యంత సన్నిహితులుగా ఉన్న వాళ్లే ఇక్కడ లెటర్‌ను లీక్ చేశారనే బలమైన వాదన కవిత వర్గం చేస్తోంది. అందుకే వారినే కోవర్టులుగా కవిత అభివర్ణిస్తున్నారు. వాళ్లనే దెయ్యాలుగా చెబుతున్నారు. కేసీఆర్‌ను తప్పుదారి పట్టించి దూరం పెడుతున్నారనేది కవిత భావన. కేసీఆర్‌కు అంత్యంత సన్నిహింతగా రోజూ సమావేశమయ్యేది ఎవరో తెలుగు రాష్ట్రాల ప్రజలకు బాగా తెలుసు. అలాంటి వ్యక్తులు కేటీఆర్‌కు తెలియకుండా చేసి ఉంటారా అనేది మరో అనుమానం. అందుకే కవితపై కుట్ర జరుగుతోందని కవితక్క టీం గట్టిగా చెబుతున్నారు. అయితే పార్టీలో కొందరి పెద్దలు మాత్రం దీన్నికి భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. లెటర్ లీకు అయింది మాత్రం కవిత టీం నుంచే అంటున్నారు. కేసీఆర్ వద్దకు యాక్సెస్ లేనందునే ఇలాంటి ఒత్తిడి వ్యూహాన్నిఆమె ఎంచుకున్నారని బీఆర్ఎస్ అంతర్గత రాజకీయాలు తెలిసిన వ్యక్తులు చెబుతున్నమాట. అంటే కేసీఆర్‌కు సన్నిహితంగా ఉండే వాళ్లను టార్గెట్ చేసేందుకు కవిత ఇది చేసి ఉంటారని వాళ్లంతా అనుమానిస్తున్నారు. అందుకే ఏం జరిగిందో తెలియకపోవడంతో చాలా మంది బీఆర్ఎస్ నేతలు గురువారం నుంచి మీడియాకు అందుబాటులో లేకుండా పోయారు. ఫోన్‌లు కూడా లేపడం లేదని తెలుస్తోంది. ఈ వివాదం చల్లబడే వరకు వాళ్లంతా ఇలా ఫ్లైట్ మోడ్‌లో ఉంటారని చెప్పుకుంటున్నారు. కేసీఆర్ రాజకీయం బాగా తెలిసిన వ్యక్తులు మరో వాదన వినిపిస్తున్నారు. ఇదంతా కేసీఆర్ ప్లాన్‌లో భాగమేనని మరికొందరు అంటున్నారు. ఎవరినైనా దూరం పెట్టాలంటే కేసీఆర్ అపాయింట్మెంట్‌లు ఇవ్వబోరని, పార్టీ మీటింగ్స్‌కి కూడా పిలవరని ఇప్పుడు అదే పొజిషన్‌లో కవిత ఉండొచ్చని అంటున్నారు. నిన్నటి వరకు కవితక తగిన గౌరవం ఉన్నప్పటికీ రచ్చకెక్కారన్న కోపం కేసీఆర్‌లో ఉండొచ్చని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే నిజమైతే కవితను పార్టీ మొత్తం దూరం పెట్టినా ఆశ్చర్యపోనవసరం లేదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధినేత కొందరి వ్యక్తుల చేతిల్లో బంధీ అయిపోయి ఉన్నారనే అనుమ్మానం కవిత వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ దగ్గరే ఉంటున్న కోవర్టులు ఎవరికి కోసం పని చేస్తున్నారనేది కొత్త అనుమానానికి దారి తీస్తోంది. ఇతర పార్టీలకు పని చేస్తున్నారా లేకా తనను, పార్టీని వేరు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారా అనేది కూడా తేలాల్సి ఉంది. కేసీఆర్ బంధీ అయింది కుటుంబ సభ్యుల చేతుల్లోనా లేకుంటా బయట వ్యక్తుల చేతుల్లోనా అనేది కూడా స్పష్టం కావాలి. ఎవరి వాదన ఎలా ఉన్నా, విశ్లేషణలు ఎన్ని వచ్చినా అన్నీ చెప్పేది ఒకటే. గులాబీ తోట బయటకు కనిపించేంత అందంగా లేదనే విషయం ఇక్కడ క్లియర్‌గా అర్థమవుతోంది. అందరూ కలిసి ఉన్నామనే విషయం చెబుతున్నప్పటికీ ఏ రెక్కకు ఆ రెక్క వేరుగానే పని చేస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై మరింతగా క్లారిటీ రావలంటే మాత్రం కొన్ని ఎదురు చూడక తప్పదు.

# రైతు సంక్షేమమే ధ్యేయం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమిక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ–శ్వరులను చేసేందుకు కంకణం కట్టు–కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు.

ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు– కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు– వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు–న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమిక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఇఊర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.




# కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

మొదటిపేజీ తరువాయి..

కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది..

## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

మొదటిపేజీ తరువాయి..

సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు-న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ-టె-న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమిషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ-చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

మొదటిపేజీ తరువాయి..

ఆకట్టు-కున్నారు. ఇక, ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

## రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన

భారత్ మండపంలో 'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్' అజెండాతో ఏర్పాటు చేసిన నీతి అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ రైజింగ్–2047 విజన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి తెలంగాణ సాధించాలనుకున్న లక్ష్యాలు అందుకు అనుసరించే పాలసీలు, సుపరిపాలన విధానాలు రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం అందించాల్సిన సహకారాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక నివేదిక సమర్పిస్తారు.తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో పెట్టుబడుల సాధన, మౌలిక వసతుల అభివృద్ధికి చేపట్టే చర్యలు వివరిస్తారు. ఐటీ, ఫార్మా, పట్టణీకరణలో భవిష్యత్ కార్యాచరణ, ట్రిపుల్ ఆర్, రేడియల్ రోడ్లు, డ్రైపోర్ట్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం, యువతకు నైపుణ్య శిక్షణకి తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి సమావేశంలో వివరిస్తారు. రాష్ట్రంలో అమలు చేసిన రుణమాఫీ, వరికి బోనస్, సన్న బియ్యం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ కార్యక్రమాలపై వివరిస్తారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తీర్మానం వంటి విషయాలు ప్రస్తావిస్తారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయని సర్కారు పేర్కొంది. కేంద్రం నుంచి సాధించుకోవాల్సిన అంశాలపై ప్రభుత్వ విజ్ఞప్తులు, సంప్రదింపులు సీఎం ఢిల్లీ పర్యటనలతో సాకారమవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రవిభజన తర్వాత కేటాయించిన ఐపీఎస్ అధికారులు సరిపోవట్లేదని కేంద్రానికి ముఖ్యమంత్రి పలుమార్లు లేఖలిచ్చినట్లు వివరించింది. రోజురోజుకి పెరుగుతున్న డ్రగ్స్, సైబర్ నేరాలు, పట్టణీకరణ దృష్ట్యా ఐపీఎస్ అధికారుల సేవలు అవసరమని ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రికి వివరించారని తెలిపింది. రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్ అధికారుల పోస్టులు రాబట్టడంలో పదేళ్ల బీఆర్ఎస్ సర్కారు విఫలమైందని పేర్కొంది. కేంద్రం లేవనెత్తిన సందేహాలపై వివరణ ఇవ్వగా రాష్ట్రానికి అదనంగా 12 ఐపీఎస్ క్యాడర్ పోస్టులు పెంచుతూ నోటిఫికేషన్ జారీ చేసిందని ప్రభుత్వం వివరించింది.

# రష్యాకు భారత ఎంపీల బృందం

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళ్లుతున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది.

ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతికష్టం మీద దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో ముప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డోమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల బృందానికి కొద్ది సేపు మూసివేశారు. మాస్కోకు రావల్సిన విమానాలను వేరే ప్రాంతాలకు తరలించారు. డ్రోన్ల దాడులు, విమానాల రాకపోకలపై ప్రభావం గురించి అధికార వర్గాలు పెద్దగా స్పందించారు. నిర్ధిష్ట కారణాలను తెలియచేయలేదు. భారత



రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు. ఈ బృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్, ఎన్‌సి ఎంపి మిమాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజెష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్ , కొందరు రాయబారులు ఉన్నారు. పఃన రాత్రంతా గంటల తరబడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికారులు వెంటనే స్పందించారు. ఈ క్రమంలో పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద 153 విమానాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి సమీక్షించుకుని తాము తాత్కాలిక విమాన యాన ఆంక్షలకు దిగినట్లు- అధికారులు తెలిపారు. పలు విమానాశ్రయాలను పార్లమెంటేరియన్లతో కూడిన బృందం తొలి విడత పర్యటనలో అపశృతి అధికార వర్గాలలో కలవరానికి దారితీసింది. దాడులలో విమానానికి ఎటువంటి ముప్పు తలెత్తకపోవడం పట్ల అంతా ఊపిరి పీల్చుకున్నారు. టర్కీ దౌత్యంతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఇటీవలే జరిగిన శాంతి చర్చలలో ఎటువంటి సత్ఫలితం లేదనే విషయం ఇప్పుడు మాస్కో చుట్టు-పక్కల ఉక్రెయిన్ సాగించిన డ్రోన్ల దాడులతో తేటతెల్లం అయింది. ప్రత్యేకించి మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలోని ఎలెట్స్ పట్టణం భారీ సంఖ్యలో డ్రోన్ల దాడికి గురైందని ఆర్టీవిఐ న్యూస్ పోర్టల్ తెలిపింది. కనిమొళి సారధ్య బృందం రష్యాలోని పలువురు ఉన్నతాధికారులతో, రాయబారులతో , మేధోవర్గంతో మాట్లాడుతుంది.

# బెట్టింగ్ యాప్స్ నిషేధించండి

మొదటిపేజీ తరువాయి..



ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులను శుక్రవారం జారీ చేసింది. ఈ మేరకు పలు వ్యాఖ్యలు కూడా చేసింది. అన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వల్ల అనేక మంది పిల్లలు బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు కేఏ పాల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. చాలా మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు, నటులు, క్రికెటర్లు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్నారని, దాని వల్ల పిల్లలు ఆకర్షితులవుతున్నారని ఆరోపించారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలపై చర్యలు తీసుకోవాలని కోరారు.విచారణ సందర్భంగా కోర్టుకు ప్రత్యక్షంగా హాజరైన పాల్, "గత రెండు సంవత్సరాల్లో పిల్లలను కోల్పోయిన అనేక మంది తల్లిదండ్రుల తరపున నేను ఇక్కడ ఉన్నాను. 25 మంది బాలీవుడ్, టాలీవుడ్ నటులు/ఇన్‌ఫ్లుయెన్సర్లు అమాయకుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఒక్క తెలంగాణలోనే 1,023 మందికి పైగా బలవన్మరణానికి పాల్పడ్డారు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినందున, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణలో ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు అయింది" అని కోర్టుకు తెలిపారు.

అయితే బెట్టింగ్ సమాజ వికృత చర్య అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. చట్టాన్ని అమలు చేయడం వల్ల ప్రజలు స్వచ్ఛందంగా బెట్టింగ్‌లో పాల్గొనడాన్ని ఆపలేమని పేర్కొంది. "ఏం చేయవచ్చు? ప్రధానంగా దాన్ని ఆపాలని మేం మీతో ఉన్నాం. కానీ బహుశా మీరు చట్టం ద్వారా దీనిని ఆపవచ్చనే అపోహలో ఉన్నారు. ప్రజలు మరణించడం మనం ఆపలేనట్లే, బెట్టింగ్‌లో పాల్గొనకుండా చట్టం కూడా నిరోధించదు" అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ అంశంపై కేంద్రం ఏమి చేస్తుందో అడుగుతామని తెలిపారు.

# కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా?



మొదటిపేజీ తరువాయి..

కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు- వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు- నామమాత్రంగా పెరిగింది. కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## సివిల్స్ సప్లై భవనం తెలంగాణకే..

మొదటిపేజీ తరువాయి..

భవన్‌లో తెలుగు రాష్ట్రాల పౌరసరఫరాల శాఖ మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నాదెండ్ల మనోహర్, ఆ శాఖ కమిషనర్లు డీఎస్ చౌహాన్, సౌరభ్‌గౌర్ సమావేశమయ్యారు. పౌరసరఫరాల శాఖ, సంస్థ ఆస్తుల బదిలీపై మాట్లాడుకున్నామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. నాదెండ్ల ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాసైందని తెలంగాణ గుర్తు చేశారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా ఉన్న నాదెండ్లకే ఇవ్వాలన్నారు. ఇరు రాష్ట్రాల పౌరసరఫరా విధానాలు, ఉపయోగించే టెక్నాలజీ గురించి చర్చ జరిగిందని, అంతర్రాష్ట్రాల మధ్య ధాన్యం అక్రమ రవాణా కట్టడి గురించి మాట్లాడామని అన్నారు. ఆస్తుల బదిలీపై కూడా చర్చించామని, రాష్ట్ర విభజనలో సివిల్ సప్లై బిల్డింగ్‌లో సగం ఏపీకి వెళ్లిందని, జూన్ 1 నుంచి భవనం మొత్తం తెలంగాణకు అప్పగించనున్నారని తెలిపారు. ఇకపై ఆహార, అనుబంధ శాఖలన్నీ ఈ కార్యాలయంలోనే ఉండనున్నాయని, శాంతి శిఖర అపార్ట్‌మెంట్‌లో 16 ఫ్లాట్స్ ఉన్నాయని, అవి తెలంగాణకే రాబోతున్నాయని వివరించారు.పౌరసరఫరాల శాఖ ఆస్తుల బదిలీపై చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖకు చాలా చోట్ల ప్లాట్లు ఉన్నాయి. రాష్ట్రంలోని 16 ప్లాట్లు తెలంగాణకే చెందేలా చర్చించాం. పౌరసరఫరాల శాఖకు చెందిన సమస్యలు పరిష్కరించుకోవాలని చర్చించాం. హైదరాబాద్‌లోని సివిల్ సప్లై భవనం తెలంగాణ టేకోవర్ చేస్తుందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు మెరుగయ్యేలా చర్చించాం. చర్చల వల్ల అంతిమంగా రైతులకు, ఇరు రాష్ట్రాలకు మేలు జరగాలి. ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ భవనం పూర్తిగా తెలంగాణకు అప్పగించేలా నిర్ణయం తీసుకున్నాం. ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ భవనం జూన్ 1 నుంచి తెలంగాణకే చెందుతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

మొదటిపేజీ తరువాయి..

అవసరం లేదని.. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.ఢిల్లీలో వైరస్ వ్యాప్తి వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు, ఒళ్లు నొప్పులు ఉంటే తక్షణమే టెస్టులు చేయించుకోవాలని.. పాజిటివ్ నిర్ధారణ అయితే వెంటనే హోమ్ క్వారంటైన్ కావాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే, యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది.


**PUBLIC NOTICE**

The General Public are hereby informed that **Smt.Vadlakonda Renuka W/o Sri Vadlakonda Venkatesh** had acquired House bearing No. 4-116/2 (PTIN No. 1264103638), admeasuring 80 Square Yards or equivalent to 66.88 Square Meters, having total Plinth Area of 1440 Square Feet (i.e. Ground Floor 720 Square Feet and First Floor 720 Square Feet) with R.C.C Roof, Situated at Gramakantam, Veerabhadra Colony of Jawaharnagar Village and Municipal Corporation, Kapra Mandal, Medchal Malkajgiri District, and bounded by North: Neighbours House No. 4-116/1, South: Neighbours House No. 3-562/5, East: 10' Wide Road and West: Neighbours House No. 4-118, and it was gifted by her husband **Sri Vadlakonda Venkatesh** (Vadlakonda Venkatesh was in Possession from the year 2009 onwards), by executing a registered Gift Deed, with Document No. 60/ 2025, dated: 03.04.2025, duly registered at SRO: Shamirpet, Vadlakonda Venkatesh having two survival daughters and their names are Sony and Mounika, and **Smt. Vadlakonda Renuka** had approached AU Small Finance Bank, having one of their Area Office at Banjrahills, to avail home loan by mortgaging afore said property,

If any other legal heirs or any persons found objections If anyone has any claim/interest/dispute over the said property, the same may be reported to the undersigned within 7 days from the publication of the notice, failing which no further claim over the said property will be entertained and shall be deemed there is no Encumbrance pending against this Document.

**Mereddy Narasimha Reddy**
**(Advocate),**
**AU Small Finance Bank .,**
House No. 11-13-194/1/4, Plot No. 5
Road No. 3, Green Hills Colony
Kothapet, Ranga Reddy District-034,
Phone No. 6301426732



**ICICI Home Finance** | **కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**

**బ్రాంచి కార్యాలయం: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003**
**బ్రాంచి కార్యాలయం: 3వ అంతస్తు, డి.నం.-5-111/1, షాప్-1, కెవిఎల్ఎస్ ప్లాజా, టిజిపిడిసిఎల్ సబ్ స్టేషన్ దగ్గర, సంజీవ్ నగర్, సంగారెడ్డి, తెలంగాణ-502001**
**బ్రాంచి కార్యాలయం: డి.నం. 16-11-20/6/6/1/1, 1వ అంతస్తు, టివి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, మూసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌షుఖ్‌నగర్, హైదరాబాద్-తెలంగాణ-500036.**

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి]**
**స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | జి సిద్ధార్థ (రుణగ్రహీత) రచ్చబత్తుని జయ భానుప్రియ (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHNDH00001576541 | బాచుపల్లి గ్రామం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాచుపల్లి మండలం, కుత్బుల్లాపూర్ ఎం ఎం జిల్లా వెంగళరావునగర్ హైదరాబాద్ తెలంగాణ-500090 వద్ద సర్వే నం. 393/ఎ-బి, 346పి, 345పి, మరియు 346బి పృథ్వీ రెసిడెన్సీ, రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. 405 మరియు 406, 4వ అంతస్తు, నం. 7-6/44/405 మరియు 7-6/44/406 మొత్తం | రూ. **40,88, 308.00/-** మే 20, 2025 | రూ. 58,75, 200/- / రూ. 5,87, 520/- | జూన్ 17, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 24, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 23, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2 | చౌదరి నర్సింలు (రుణగ్రహీత) చౌదరి శృతి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHNDH00001555987 | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మండలం, కిష్టారెడ్డిపేట్ గ్రామం & జిపి సర్వే నం. 133, ఫ్లాట్ నం. 104, మొదటి అంతస్తు, ఎఎంకె టవర్స్, ఫ్లాట్ నం.లు. 15/5, 15/6 పార్ట్ | రూ. **41,37, 437.00/-** మే 20, 2025 | రూ. 45,36, 000/- / రూ. 4,53, 600/- | జూన్ 17, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 24, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 23, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | మొహమ్మద్ గౌస్ మోహియుద్దీన్ (రుణగ్రహీత) మొహమ్మద్ షర్ఫ్ మోహియుద్దీన్ (సహ-రుణగ్రహీత) సుమైయ బేగం (సహ-రుణగ్రహీత 2) లోన్ అకౌంట్ నెం. LHSEC00001494636 LHSEC00001494671 | ఫ్లాట్ నం: 501, 5వ అంతస్తు బాబాస్ జీవన్ రెసిడెన్సీ, మున్సిపల్ నం. 12-1-580/5 (ఓల్డ్), మున్సిపల్ నం. 12-1-580/5/501 (న్యూ) సయ్యద్ అలీ గూడ, మెహదీపట్నం, హైదరాబాద్, తెలంగాణ-500090 | రూ. **30,86, 875/-** మే 20, 2025 | రూ. 34,74, 900/- / రూ. 3,47, 490/- | జూన్ 17, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 24, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 23, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు జూన్ 23, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జూన్ 23, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ **(ఇ)** ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జూన్ 23, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : మే 24, 2025
ప్రదేశం : హైదరాబాద్, సంగారెడ్డి

**అధీకృత అధికారి, "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"**
CIN Number:- U65922MH1999PLC120106



**పబ్లిక్ నోటీసు**
**ఆభరణాల వేలం కోరుతూ ఆహ్వాన ప్రకటన**

**నమోదిత కార్యాలయం:** 601 & 602, పెనిన్సులా బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ A, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై - 400 013.

**DCB BANK**

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు **DCB బ్యాంక్ లిమిటెడ్** (DCB బ్యాంక్)లో తాకట్టు పెట్టిన జ్యువెలరీకి సంబంధించి **DCB బ్యాంక్ లిమిటెడ్** నుండి పొందే సౌకర్యాలలో మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయబడ్డాయి. తాకట్టు పెట్టిన ఆభరణాలు మొత్తం బకాయిలు చెల్లించడంలో విఫలమైనందున మేము వాటిని వేలం వేయడానికి పూనుకున్నాము. **DCB బ్యాంక్ లిమిటెడ్** ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(ల)ను తీసివేయడానికి / వేలం తేదీ(ల)ని మార్చడానికి అధికారం కలిగి ఉంది. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.Samil.in** ద్వారా **06-06-2025 మ॥ 12:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల** వరకు నిర్వహించబడుతుంది.

| క్ర.సం. | ఖాతాదారు ఐడి | ఖాతాదారు పేరు | లొకేషన్/ ప్రదేశం |
|---|---|---|---|
| 1 | 103486660 | బచ్చు సందీప్ కుమార్ | వరంగల్ |
| 2 | 102762873 | ఎలాకియ | వరంగల్ |
| 3 | 101927181 | మలుగు మమత | వరంగల్ |
| 4 | 103313947 | నరెడ్ల రాజు | వరంగల్ |
| 5 | 105649352 | పొరెడ్డి ప్రశాంత్ | వరంగల్ |
| 6 | 105185384 | ముప్పరపు రవి | వరంగల్ |
| 7 | 104809299 | పోలేపాక జయంత్ | వరంగల్ |
| 8 | 102838906 | రమేష్ పసునూరి | వరంగల్ |
| 9 | 101456470 | లక్కర్సు రజిని | వరంగల్ |
| 10 | 105773629 | జన్ను అనసూర్య | వరంగల్ |
| 11 | 106306538 | జ్యోతి కాంతి | వరంగల్ |
| 12 | 105192524 | బైరి స్వప్న | వరంగల్ |
| 13 | 15052405 | తోట రాజేంద్ర ప్రసాద్ | వరంగల్ |
| 14 | 107422190 | వంచనగిరి తిరుపతి | వరంగల్ |
| 15 | 103423188 | పార్నంది రాణి | వరంగల్ |
| 16 | 102800190 | మిరియానం సాయికుమార్ | హైదరాబాద్ |
| 17 | 101486919 | నూర్జహాన్ | హైదరాబాద్ |
| 18 | 107625747 | మహ్మద్ హమీద్ ఉద్దీన్ | హైదరాబాద్ |
| 19 | 27217348 | షెహజాద్ ఇక్బాల్ అలీ ధనానీ | హైదరాబాద్ |
| 20 | 27270073 | షెహనాజ్ నాదిర్షా బదానీ | హైదరాబాద్ |
| 21 | 100647843 | ఆసిఫ్ బదానీ | హైదరాబాద్ |
| 22 | 106496468 | చింతాడ సంతోషి | హైదరాబాద్ |
| 23 | 101924364 | సయ్యద్ అబ్దుల్లా | హైదరాబాద్ |
| 24 | 105089718 | గజం భాగ్య | హైదరాబాద్ |
| 25 | 102827326 | వుయ్యూరి రంగబాబు | హైదరాబాద్ |
| 26 | 102657722 | కోట్ల లక్ష్మీ బాయి | హైదరాబాద్ |
| 27 | 106410732 | బోడపట్ల జ్యోత్స్న రెడ్డి | హైదరాబాద్ |
| 28 | 106239967 | మౌనిక కండల | హైదరాబాద్ |
| 29 | 100639144 | వద్సరియా అహ్మదాలీ నజరాల్ | హైదరాబాద్ |
| 30 | 900030278 | కాల్వ ప్రవీణ్ కుమార్ | హైదరాబాద్ |
| 31 | 105990099 | మహ్మద్ ముజీబుల్లా ఖాన్ | హైదరాబాద్ |
| 32 | 102901490 | అలోక్ కుమార్ జైన్ | హైదరాబాద్ |
| 33 | 103179461 | సలేహా యాస్మీన్ | వరంగల్ |
| 34 | 102422554 | అన్నవజ్జుల హన్మంత్ ప్ర | వరంగల్ |
| 35 | 102786871 | మహమ్మద్ జావీద్ పాషా | వరంగల్ |
| 36 | 103356196 | సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్ | వరంగల్ |
| 37 | 104088537 | మంద రాజ్యం | వరంగల్ |
| 38 | 103006540 | పీచర స్వర్ణలత | వరంగల్ |
| 39 | 105466431 | మోతుకూరి రోహిత్ | వరంగల్ |
| 40 | 100486393 | కోట సత్యనారాయణ రెడ్డి | వరంగల్ |
| 41 | 102448843 | కొడకండ్ల లక్ష్మీనరసింహ | వరంగల్ |
| 42 | 105251005 | మార్తా సందీప్ | వరంగల్ |
| 43 | 103418316 | నెల్లుట్ల సృజన్ | వరంగల్ |
| 44 | 106510788 | గంటా మధుకర్ రెడ్డి | వరంగల్ |
| 45 | 106940829 | మహ్మద్ సలీమ్ పాషా | వరంగల్ |
| 46 | 102695421 | కోట వినత | వరంగల్ |
| 47 | 107535898 | సంతోష్ కుమార్ కంపెల్లి | వరంగల్ |
| 48 | 106699567 | మామిడాల రాజేందర్ | వరంగల్ |
| 49 | 104341664 | మోతుకూరి విజయ లక్ష్మి | వరంగల్ |
| 50 | 102778084 | బూరుగుపల్లి మమత | వరంగల్ |
| 51 | 100918795 | దుంపల ప్రవీణ్ కుమార్ | వరంగల్ |
| 52 | 106748588 | పండుగ లహరి | హైదరాబాద్ |
| 53 | 101153018 | నడిపల్లి రాజ్‌కుమార్ | హైదరాబాద్ |
| 54 | 106963412 | మోత్కూరి నాగేంద్ర బాబు | హైదరాబాద్ |
| 55 | 102879550 | తెన్నేటి రాజశేఖర్ రెడ్డి | హైదరాబాద్ |
| 56 | 106780120 | గోగుల దీప | హైదరాబాద్ |
| 57 | 103805039 | వణుకూరి వెంకట సాయిరాం | హైదరాబాద్ |
| 58 | 106183410 | విశాల్ పటేల్ | హైదరాబాద్ |
| 59 | 105484983 | బాలు సతీష్ | హైదరాబాద్ |
| 60 | 105351413 | సాయిని స్వాతి | హైదరాబాద్ |
| 61 | 100401533 | రఘు కృష్ణ విట్టల్ | హైదరాబాద్ |
| 62 | 103403918 | మంగళపల్లి చందన | హైదరాబాద్ |
| 63 | 103929459 | యధుగాని రాజు | హైదరాబాద్ |
| 64 | 107640532 | గోలీ కావ్య | హైదరాబాద్ |
| 65 | 107384652 | మొహమ్మద్ అబ్దుల్ మజీద్ | హైదరాబాద్ |
| 66 | 106227637 | పొట్టుముత్తు దిలీప్ కుమార్ | హైదరాబాద్ |
| 67 | 105675792 | పల్సి నిరంజన్ | హైదరాబాద్ |
| 68 | 106429043 | వీరమల్ల మహేష్ | హైదరాబాద్ |
| 69 | 106788736 | పగడాల శ్రీను | హైదరాబాద్ |
| 70 | 100090273 | నీల శ్రీవాణి | హైదరాబాద్ |
| 71 | 105595592 | మడిపడిగె శ్రీనివాస్ గౌడ్ | హైదరాబాద్ |
| 72 | 107228256 | నాగంకేరి ప్రశాంత్ రెడ్డి | హైదరాబాద్ |
| 73 | 105588702 | పుధారి హేమలత | హైదరాబాద్ |
| 74 | 100815377 | గోపాల వనజ | హైదరాబాద్ |
| 75 | 100659119 | శ్యామ్ సుందర్ రెడ్డి సి | హైదరాబాద్ |
| 76 | 106715078 | ఓర్సు రాజశేఖర్ | హైదరాబాద్ |
| 77 | 106446116 | సుబ్రహ్మణ్యం ఎస్ పి | హైదరాబాద్ |
| 78 | 106714743 | గుగులోతు నీలావతి | హైదరాబాద్ |
| 79 | 100746715 | నేతల ఇందిర | హైదరాబాద్ |
| 80 | 106594622 | ముదిమాణిక్యం సుహాసిని | హైదరాబాద్ |
| 81 | 100198726 | మన్నె రాంరెడ్డి | హైదరాబాద్ |
| 82 | 100584605 | శాంత కుమారి | హైదరాబాద్ |
| 83 | 101256744 | పబ్బల కృష్ణ | హైదరాబాద్ |
| 84 | 107644719 | కొరవాని లక్ష్మి | హైదరాబాద్ |
| 85 | 103675595 | పర్వతం తిరుపతి | రేకుర్తి |
| 86 | 105975067 | పల్లె సాగర్ | రేకుర్తి |
| 87 | 105278653 | సయ్యదా నసీమ్ ఉన్నిసా | రేకుర్తి |
| 88 | 104314891 | బొండ్ల శివాజీ వర్మ | రేకుర్తి |
| 89 | 102323516 | కొండబత్తిని విజయలక్ష్మి | రేకుర్తి |
| 90 | 106168220 | కొండపల్కల అభిలాష్ | రేకుర్తి |
| 91 | 102610109 | అన్నం శ్రవణ్ | రేకుర్తి |
| 92 | 104678883 | కడవేర్గుల శ్రీనివాస్ | రేకుర్తి |
| 93 | 105349321 | కాశిక రాజేందర్ | రేకుర్తి |
| 94 | 103835190 | కొండబత్తిని మురళి | రేకుర్తి |
| 95 | 106506154 | సునావత్ సంతోష్ | రేకుర్తి |
| 96 | 103014332 | వాంకుడోత్ కబీర్ | పెద్దతండా |
| 97 | 101692659 | పులకాని వెంకన్న | పెద్దతండా |
| 98 | 103021843 | చీర్ల సాగర్ | హైదరాబాద్ |
| 99 | 101725021 | దొంతినేని ప్రమోద్ రావు | హైదరాబాద్ |
| 100 | 105397435 | గడ్డం పూజిత | మోతె |
| 101 | 105419287 | మారవేని మల్లేష్ | మోతె |
| 102 | 104158596 | గొల్లపెల్లి నవ్య | మోతె |
| 103 | 101907005 | ఆత్మకూరి కళ | మోతె |
| 104 | 102927033 | పోతు రాజశేఖర్ | మోతె |
| 105 | 103421707 | నాగిశెట్టి ప్రమీల | మోతె |
| 106 | 106640210 | జనగం వినీల్ | మోతె |
| 107 | 103571019 | అమరగొండ సుమంత్ | మోతె |
| 108 | 105499929 | మొహమ్మద్ రియాజ్ | మోతె |
| 109 | 105970558 | తొట్ల మంగ | మోతె |
| 110 | 105020202 | గూడూరి మహేందర్ రెడ్డి | కొత్తపల్లి |
| 111 | 102005586 | బూర్గుల అనిత | కొత్తపల్లి |
| 112 | 105398751 | పెసరు స్వప్న | కొత్తపల్లి |
| 113 | 105842959 | జంబుల తిరుపతి | కొత్తపల్లి |
| 114 | 105045134 | బద్దం అశోక్ రెడ్డి | కొత్తపల్లి |
| 115 | 104314395 | పోతారం మీన | కొత్తపల్లి |
| 116 | 105106766 | బీర్తీ స్వప్న | కొత్తపల్లి |
| 117 | 107434376 | పసుపునూటి చంద్రశేఖర్ | కొత్తపల్లి |
| 118 | 106441056 | తొగరు రాజేందర్ | కొత్తపల్లి |
| 119 | 104464842 | తన్నీరు అంజయ్య | కొత్తపల్లి |
| 120 | 103857387 | కొర్తివాడ వీరేశం | నర్సాపూర్ |
| 121 | 106175156 | మాలోత్ బుజ్జి | నర్సాపూర్ |
| 122 | 103584276 | మామిడాల విజయ్ కుమార్ | నర్సాపూర్ |
| 123 | 104151773 | మహ్మద్ షభానా | నర్సాపూర్ |
| 124 | 103146840 | చందా కృష్ణచైతన్య | నర్సాపూర్ |
| 125 | 101375127 | పబ్బతి శ్రీనివాస్ రెడ్డి | నర్సాపూర్ |
| 126 | 101805209 | గుండ లక్ష్మి | నర్సాపూర్ |
| 127 | 105166552 | మహ్మద్ అలీమొద్దీన్ | నర్సాపూర్ |
| 128 | 104979320 | బోనాల రాజు | నర్సాపూర్ |
| 129 | 107456953 | దత్తి వెంకట పద్మజ | రంగారెడ్డి |
| 130 | 102938811 | ఎ విజయ లక్ష్మి | రంగారెడ్డి |
| 131 | 102222809 | చుక్కల పద్మ | రంగారెడ్డి |
| 132 | 104672185 | యారం సంధ్యా రాణి | రంగారెడ్డి |
| 133 | 106238586 | పవన్ సంఖల | రంగారెడ్డి |
| 134 | 105465224 | కాయితి హేమలత | మంచిర్యాల |
| 135 | 102740726 | బోనగిరి రవి | మంచిర్యాల |
| 136 | 101690028 | చకినారపు సంతోష్ కుమార్ | మంచిర్యాల |
| 137 | 105825853 | చొప్పరి ఆనంద్ | మంచిర్యాల |
| 138 | 105563809 | మునీరుద్దీన్ మహమ్మద్ | కరీంనగర్ |
| 139 | 105177854 | వనం నాగరాజు | కరీంనగర్ |
| 140 | 102878854 | కొండపాక సురేష్ | కరీంనగర్ |
| 141 | 102450767 | గౌరిశెట్టి భూపతి | కరీంనగర్ |
| 142 | 103296161 | మహ్మద్ అజారుద్దీన్ | కరీంనగర్ |
| 143 | 102866418 | చిలుకూరి నాగసాయి నందిన్ | ఖమ్మం |
| 144 | 105824657 | సందా శ్రీనివాసులు | జడ్చర్ల |
| 145 | 103398251 | మొరం పరమేశ్వర్ రావు | జడ్చర్ల |
| 146 | 101949426 | అఫ్రాపున్నీసా బేగం | జడ్చర్ల |
| 147 | 103630214 | డి రాజు | జడ్చర్ల |
| 148 | 107036188 | జానగారి శ్రీనువాసులు | జడ్చర్ల |
| 149 | 106996979 | బొమ్మల ప్రశాంత్ | ఆదిలాబాద్ |
| 150 | 103713205 | దాతు కనకయ్య | కరీంనగర్ |
| 151 | 106080103 | బూస శోభారాణి | కరీంనగర్ |
| 152 | 106240439 | ఎరవెల్లి నరేందర్ | కరీంనగర్ |
| 153 | 105853914 | బాలసాని నరేష్ | కరీంనగర్ |
| 154 | 102905898 | గుమ్మడి హరీష్ | కరీంనగర్ |
| 155 | 105471964 | ఎండీ అక్బర్ | కరీంనగర్ |
| 156 | 105697021 | ఫర్వీన్ బేగం | కరీంనగర్ |
| 157 | 102807944 | పొన్నం తిరుపతి | కరీంనగర్ |
| 158 | 103521031 | మహ్మద్ ఫక్రుద్దీన్ | కరీంనగర్ |
| 159 | 102896497 | వేల్పుల సతీష్ | కరీంనగర్ |
| 160 | 102915936 | ఎండీ సాజీద్ ఖాన్ | కరీంనగర్ |
| 161 | 106580527 | మొజమ్మెల్ సుల్తానా | కరీంనగర్ |
| 162 | 106595586 | ప్రసాద్ గుమ్మడి | కరీంనగర్ |
| 163 | 106674252 | ఫర్వాజ్ | కరీంనగర్ |
| 164 | 105762761 | మహ్మద్ సుమైర్ | కరీంనగర్ |
| 165 | 106642310 | దుర్గం నిఖిల్ | భూపాలపల్లి |
| 166 | 102918326 | వేల్పుల తిరుపతి | భూపాలపల్లి |
| 167 | 103651619 | ఆషాడపు సతీష్ | భూపాలపల్లి |
| 168 | 104166258 | మంకు మొండయ్య | భూపాలపల్లి |
| 169 | 103230076 | వైనాల వెంకటేష్ | భూపాలపల్లి |
| 170 | 102917589 | ఇస్లావత్ రాజు నాయక్ | భూపాలపల్లి |
| 171 | 104152473 | కోటి అత్మాపురం | భూపాలపల్లి |
| 172 | 103313742 | కండ్లగోగు చంద్రయ్య | భూపాలపల్లి |
| 173 | 106112053 | కొండా గొర్ల సింధూజ | భూపాలపల్లి |
| 174 | 104764330 | ధరావత్ హుస్సేన్ | భూపాలపల్లి |
| 175 | 103948539 | పైతారి ప్రశాంత్ | భూపాలపల్లి |
| 176 | 103316976 | అనుసూరి రాజవీరు | భూపాలపల్లి |
| 177 | 105700370 | ఓటం స్వర్ణలత | భూపాలపల్లి |
| 178 | 107154750 | బేతు సంపత్ | భూపాలపల్లి |
| 179 | 102761147 | మహ్మద్ తాజొద్దీన్ | భూపాలపల్లి |
| 180 | 105773041 | రాహుల్ నాయక్ జరుపుల | భూపాలపల్లి |
| 181 | 103056188 | గంపల భువనేశ్వరి | భూపాలపల్లి |
| 182 | 102801632 | కిన్నెర పున్నంచందర్ | భూపాలపల్లి |
| 183 | 105754081 | చెన్నకేశవుల సాయి లోహిత్ | ఖమ్మం |
| 184 | 105720561 | ఇస్లావత్ నరేష్ | ఖమ్మం |
| 185 | 104218669 | కుంచం అనూష | ఖమ్మం |
| 186 | 103781722 | కుంచం రాజు | ఖమ్మం |
| 187 | 104021804 | మేకల రాంబాబు | ఖమ్మం |
| 188 | 104511831 | చట్టుమల ప్రవీణ్ కుమార్ | ఖమ్మం |
| 189 | 106296773 | బెల్లంకొండ హరీష్ | మేడ్చల్-మల్కాజ్‌గిరి |
| 190 | 106031719 | కందాడి లక్ష్మా రెడ్డి | మేడ్చల్-మల్కాజ్‌గిరి |
| 191 | 104480676 | పులిగిల లింగస్వామి | మేడ్చల్-మల్కాజ్‌గిరి |
| 192 | 105088998 | మడికొండ నాగరాజు | మేడ్చల్-మల్కాజ్‌గిరి |
| 193 | 103550304 | చిలకమర్రి బాల్ రాజ్ | మేడ్చల్-మల్కాజ్‌గిరి |
| 194 | 104843647 | ఏర్పుల రాంచందర్ | సంగారెడ్డి |
| 195 | 104767468 | మహ్మద్ సమియొద్దీన్ | సంగారెడ్డి |
| 196 | 105466057 | భరత్ | సంగారెడ్డి |
| 197 | 105252835 | గమని సంజీవులు | సంగారెడ్డి |
| 198 | 103603700 | పిట్ల యాదయ్య | సంగారెడ్డి |
| 199 | 105802554 | దారవత్ రమేష్ | సంగారెడ్డి |
| 200 | 104262338 | బానోత్ దేవి సింగ్ | సంగారెడ్డి |
| 201 | 105925334 | అంకర్ కవితా బాయి | సంగారెడ్డి |
| 202 | 103330599 | జొన్నాడ ప్రవీణ్ కుమార్ | సంగారెడ్డి |
| 203 | 105743761 | వి బాల్ రాజ్ | సంగారెడ్డి |
| 204 | 106309935 | సునావత్ జ్ఞానేశ్వర్ | సంగారెడ్డి |
| 205 | 105095469 | ఈలప్రోలు తిరుపతిరావు | ఖమ్మం |
| 206 | 104231011 | తాళ్లూరి సుధాకర్ | ఖమ్మం |
| 207 | 104163083 | దండు రవివర్మ | సత్తుపల్లి |
| 208 | 104865104 | ప్రకాష్ ఎ | పంగ్రా |
| 209 | 104321640 | మిర్దొడ్డి నరేందర్ | పంగ్రా |
| 210 | 105276253 | కుక్కల నవీన్ | పంగ్రా |
| 211 | 105214896 | పసరగొండ మానస | వరంగల్ |
| 212 | 104944640 | అమ్మ రోహిత్ | వరంగల్ |
| 213 | 105568951 | సత్యానంద్ తేలు | వరంగల్ |
| 214 | 106195588 | కాలే పద్మ | వరంగల్ |
| 215 | 104474482 | రాగేరి కమలాకర్ | వరంగల్ |
| 216 | 107600762 | ముదిగొండ ఇందిర | మేడ్చల్-మల్కాజ్‌గిరి |
| 217 | 106746277 | మధ్య బోయిన సందీప్ | మేడ్చల్-మల్కాజ్‌గిరి |
| 218 | 103296190 | దోరేపల్లి శంకరయ్య | మేడ్చల్-మల్కాజ్‌గిరి |
| 219 | 106574927 | సమీనా బేగం | మేడ్చల్-మల్కాజ్‌గిరి |

ఈ ప్రచురణ ద్వారా, సంబంధిత రుణగ్రహీతలు/ప్లెడ్జర్‌లకు ఇందుమూలంగా చివరి నోటీసు ఇవ్వబడింది మరియు రీకాల్ చేయబడిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, వడ్డీ మరియు అన్ని ఛార్జీలతో వెంటనే లేదా ఏ విధంగానైనా షెడ్యూల్ చేయబడిన వేలం తేదీకి ముందుగా చెల్లించవచ్చు లేదా ఏ విధంగానైనా విఫలమైతే ఆభరణాలు వేలం వేయబడతాయి. షెడ్యూల్ చేయబడిన వేలం తేదీలో అత్యధిక బిడ్డర్‌కు వేలం వేయబడని వస్తువులు తదుపరి నోటీసు లేకుండా మరే ఇతర రోజు(ల)లో వేలం వేయబడతాయి. వేలంలో పాల్గొనడం మరియు బిడ్‌ల అంగీకారం DCB బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది. వేలం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది", "అక్కడ ఏముంటే అది"** మరియు **"నో రీకోర్స్ బేసిస్"** మరియు ఆభరణాలు లేదా వాటి వేలానికి సంబంధించిన ఏవైనా క్లెయిమ్‌లు, వివాదాలు, అభ్యంతరాలకు DCB బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు. **బిడ్డర్లు వేలంలో పాల్గొనడానికి, వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం దయచేసి https://egold.auctiontiger.net**ని సందర్శించవచ్చు.

**ప్రదేశం: తెలంగాణ**
**తేదీ: 24-05-2025**

సం/-**అధీకృత అధికారి,**
DCB బ్యాంక్ లిమిటెడ్

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు

రాష్ట్ర రోడ్లు భవనాలు సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల



మండలం తాళ్ల వెల్లంల గ్రామ మాజీ సర్పంచ్, గౌడ సంఘం అధ్యక్షులు, చిట్యాల లైన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ హైదరాబాద్ లో మినిస్టర్స్ క్వార్టర్స్ లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తాళ్ల వెల్లంల తాజా మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య తో కలిసి ఆయన మంత్రిని గజమాలతో సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామానగుళ్ల శివ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్మీ ఉద్యోగులు

కోదాడ మే 23 (సాక్ష్యం)

పట్టణానికి చెందిన రమాదేవి అనే మహిళ శరత్ బాబు అనే వ్యక్తికి



నాలుగు లక్షలు ఇవ్వాల్సి ఉంది. నాలుగు లక్షలు డబ్బులు లేకపోవడంతో సంతకం చేసి చెక్కు ఇచ్చింది. శరత్ బాబు అనే వ్యక్తి చెక్కు పోగొట్టుకొని గత రెండు రోజులుగా బాధపడుతున్నాడు. ఇదే తరుణంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు గుండా మధుసూదన్ రావు, వెంకన్న అనే ఇద్దరు వ్యక్తులకు కోదాడ పట్టణంలో ఖాతాదారురాలి సంతకంతో కూడి ఉన్న నాలుగు లక్షల విలువ చేసి చెక్కు దొరికింది. ఆ చెక్కు బ్యాంక్ ఆఫ్ బరోడా కు చెందిన కావడంతో ఆ బ్యాంకు కి వెళ్లి బాధితురాలు వివరాలు తీసుకొని నేరుగా వాళ్ళ ఇంటికి వెళ్లి చెక్కు అందించారు. దీంతో ఆర్మీ ఉద్యోగులను పట్టణవాసులు అభినందిస్తున్నారు.

## బడి ముద్దు, పని వద్దు అని కోరుతూ అవగాహనా ర్యాలీ

కోదాడ మే 23 (సాక్ష్యం)

బడి ముద్దు, పని వద్దు అనే అంశంపై శుక్రవారం కోదాడలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. చింతలపాలెం ఎంఈఓ నారపరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ దురదృష్టకరం అన్నారు. గమనం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు అంకతి అనసూయ మాట్లాడుతూ బాల కార్మికులను బడిబాట పట్టించే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు.




యుటిఎఫ్ డివిజన్ కార్యదర్శి సమత్సారు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్న గమనం సంస్థను అభినందించారు. ఓరుగంటి నాగేశ్వరరావు వేనేపల్లి నాగేశ్వరరావు రమాదేవి చంద్రకళ బుర్రి శ్రీనివాస్ ఎస్కే జానీ ప్రవీణ సుజాత వింధ్య పాల్గొన్నారు.

## శుక్రవారం సందర్భంగా సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:

శివ్వంపేట మండల కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకొని సంతోషిమాత అమ్మవారి కి పంచామృతాలు, పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేకం పూజలు చేశామని పూజారి శాస్త్రుల శ్రీ హర్ష తెలిపారు భక్తులు పలు విధ ద్రవ్యాలు, గాజులు, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి, రకరకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి ధూప, దీపం, పండ్లు, ఫలాలు నైవేద్యం సమర్పించి మంగళహారతి చేశారు.సంతోషి మత రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలి

### ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 23(సాక్ష్యం న్యూస్): ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం



తోటలు, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి, పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు,అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితోపాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింత మంది అభ్యుదయ రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలని కోరారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు చేసే రైతులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన పంటలు, కూరగాయల పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ శాసనసభ్యులు, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. వివిధ రకాల పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు సాధిస్తున్న అభ్యుదయ రైతులు మరి కొంతమంది అభ్యుదయ రైతులను తయారు చేయాలని, రైతులలో వ్యాపార దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని, రైతులు పండించిన పంటలకు పటిష్ట మార్కెట్ వ్యవస్థ ఉండాలని, మధ్యదళారీ వ్యవస్థ తగ్గాలని అన్నారు. వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి పెట్టుబడి తగ్గేలా చూడాలన్నారు. ప్రతి పంటకు పటిష్టమైన మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయటమే కాకుండా, సూక్ష్మ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటలకు విలువ ఆధారిత సౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలో గడచిన 10 సంవత్సరాలలో నీటిపారుదల సౌకర్యాలు పెరిగినందున రైతులు వరి వైపు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. చందంపేట అభ్యుదయ రైతు పద్మా రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పంటలు పండించడం, సంప్రదాయ పద్ధతిలో భూగర్భ జలాలు పెంచేందుకు కందకాల తవ్వకం, ఉద్యాన, కూరగాయల పంటల వల్ల గడిచిన 10, 15 సంవత్సరాల నుండి వ్యవసాయంలో తాను అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నానని, గత 14 సంవత్సరాలుగా పంటలకు ఎలాంటి రసాయన ఎరువులు వినియోగించలేదని తెలిపారు.వరి ద్వారా రైతులకు ఎలాంటి లాభం లేదని, అందువలన ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు వెళ్ళవలసిన అవసరం ఉందని, ఇందుకు ప్రభుత్వం అవసరమైన వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ అందజేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ రైతు మరియు ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ తాను గడిచిన పది సంవత్సరాల నుండి ఏలాంటి పురుగుమందులు, ఎరువులు వాడకుండా సాధారణ పంటలతో పాటు, పనస, మామిడి , చెమ్మ వంటి కూరగాయలను పండిస్తున్నానని, రైతు స్వయం సమృద్ధి సాధించడంతోపాటు, ఆరోగ్యం, స్వచ్ఛమైన, అత్యుత్తమ పోషక విలువలు కలిగిన పంటలను పండించేందుకు తాను ప్రకృతి వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. సహజంగా పండిన పంటలలో సారం ఎక్కువగా ఉంటుందని అన్నారు. కరోనా కారణంగా చావుకు దగ్గరగా వెళ్ళిన తాను హైదరాబాదు నుండి తన సొంత గ్రామానికి వచ్చి ఆవులతో, దేశవాళి విత్తనాలను వినియోగించి ప్రకృతి వ్యవసాయం చేసిన తర్వాత తన ఆరోగ్యం బాగు పడిందని, పత్తి, వరి పంటలను, ఇతర పంటలను సైతం ఎలాంటి రసాయన మందులు వాడకుండా పంటలను పండిస్తున్నానని, తన దగ్గర వినియోగదారులు వంద రూపాయల విలువచేసే వ్యవసాయ ఉత్పత్తులను కూడా 200 ఇచ్చి కొంటున్నారని, వ్యవసాయం ద్వారా జీవన విధానాన్ని మార్చుకునే విధంగా రైతులు,ప్రజలను తయారు



చేయాల్సిన అవసరం ఉందని, గత ఐదు సంవత్సరాలలో తాను ఎరువులు పురుగు మందుల పై 10 రూపాయలు ఖర్చు చేయలేదని చందూరు మండలం, జక్కులవారి గూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు జక్కుల వెంకటేష్ అన్నారు. వ్యవసాయంపై ఉన్న మక్కువతో వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని గ్రామానికి వచ్చి ముందుగా సెమి ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ తర్వాత పూర్తిగా సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించానని, మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉన్న ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేయాలని నిడమనూరు మండలం, గుంటుపల్లి కి చెందిన రైతు నవీన్ రెడ్డి అన్నారు. తాను పండించిన పంటలను నల్గొండ తో పాటు, హైదరాబాదులో అమ్మేందుకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నానని, నల్గొండలో ప్రస్తుతం రెండు స్టాల్స్ నిర్వహిస్తున్నానని, త్వరలోనే హైదరాబాద్లో మరో స్టాల్ ఏర్పాటు చేస్తున్నానని, సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలను డబుల్ రేట్ ఇచ్చి కొనేందుకు వినియోగదాలు సిద్ధంగా ఉన్నారని, అందువల్ల రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తానొక్కడినే సేంద్రీయ వ్యవసాయం చేయటమే కాకుండా, గ్రామాన్ని మొత్తాన్ని సేంద్రియ గ్రామంగా మార్చాలని కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. మందులు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు అన్ని ఏర్పాటు చేసుకుని గోదాం కూడా కట్టించుకుని రైతుకు అన్ని సులభంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు నవీన్ రెడ్డి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు కొట్టం సత్తిరెడ్డి, శ్రీనివాసరావు, మందడి గోపాల్ రెడ్డి, పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బొడ్డుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న తదితరులు నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు తదితర అంశాలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు. కూరగాయల సాగు సాగు, పామాయిల్ పై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కరపత్రాన్ని, బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## ఊరూరా ప్రజల నాయకుడి జన్మదిన వేడుకలు

### ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు

చిట్యాల మే 23( సాక్ష్యం న్యూస్) రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన



వేడుకలను నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ పలువురు నాయకులు మాట్లాడుతూ 5 సార్లు ఎమ్మెల్యేగా,2 సార్లు మంత్రిగా,ఒకసారి ఎంపీ గా గెలిచిన చరిత్ర మంత్రి వెంకట్ రెడ్డిదే.... నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారం చేస్తూ ప్రజల మనలను పొందిన నాయకుడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర పోరాటంలో పాల్గొని యావత్ తెలంగాణ ప్రజలకోసం మంత్రి పదవికే రాజీనామా చేసిన గొప్ప చరిత్ర వెంకట్ రెడ్డి దేన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండవసారి అధికారంలోకి వచ్చాక వెంకట్ రెడ్డి సీఎం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చిట్యాల పట్టణంలో ని జాతీయ రహదారి 65 పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అండర్ పాస్ లను పెంచాలని ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, మంత్రి వెంకట్ రెడ్డి కలిసి సమస్య పరిష్కారం అయ్యేలా పోరాటం చేస్తామని తెలిపారు. చిట్యాల పట్టణ ప్రజల భద్రత కోసం కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ అధ్యక్షులు చిన్న మల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్య, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, నాయకులు ఎస్కే ఇబ్రహీం, ఎల్ల మల్లేష్, బొబ్బలి రాంరెడ్డి, జంపాల వెంకన్న, కోమటిరెడ్డి రామిరెడ్డి, సాగర్ల గోవర్ధన్, బోడ శ్రీను, దేశపాక రాజేష్, పాల శివ, బూడిద లింగస్వామి, సంతు సింగ్, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ముస్లిం సోదరులకు విజ్ఞప్తి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: మే 23

జనగామ ముస్లింలు ఎవరు కూడా ఆవు మరియు ఆవులలో తక్కువ వయసు కలిగిన వాటిని వధించి బక్రీద్ పండుగను జరుపుకోవద్దని



జనగామ జిల్లా ముస్లిం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్ జనగామ జిల్లా ముస్లిం సోదరీ సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఆవు బలి నిషేధ చట్టం అమల్లో ఉన్నందున ముస్లిం సోదరులందరూ కూడా చట్టప్రకారం నడుచుకోవాలని కోరారు. ప్రభుత్వం విధించిన చట్టంలోని నిబంధనల ప్రకారం , ఆవు మాంసాన్ని విక్రయించిన,కొనుగోలు చేసిన, వధించిన చట్టప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి మరో మతం పూజించే జంతువులను వధించి వారి మనోభావాలను దెబ్బతీయ వద్దని కోరారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లిం డెవలప్మెంట్ జనగామ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

### ఎన్ కౌంటర్ పై సుప్రీం జడ్జితో విచారించాలి : విలేకరుల సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ డివిజన్ మే 23 (సాక్ష్యం న్యూస్) ఛత్తీస్ ఘడ్ లో జరుగుతున్న ఆపరేషన్ కగార్ ను ప్రభుత్వం వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం నరమేధం సాగిస్తుందని ఆయన వ్యక్తులు చేశారు. ఎంతోమంది మావోయిస్టులు చనిపోయారని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరిట సృష్టించే నెరవేదాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపి అక్కడ ఉన్న మిలిటరీ పోలీసు



బలగాలను వెనక్కి పిలిపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసుల ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న వారిని ప్రభుత్వం దుర్మార్గంగా చంపడం హేమమైన చర్య అన్నారు. చర్చలకు వస్తామని సానుకూలంగా స్పందించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా కక్షపూరితంగా ఎన్కౌంటర్ చేయడం సరైనది కాదన్నారు. అడవిలో ఉన్నవారు ప్రజల కోసం పోరాడుతున్నారే తప్ప వ్యక్తిగత హింస చేయడం లేదని చెప్పారు వారిని దేశద్రోహులుగా ఉగ్రవాదులుగా కాల్చి చంపడం సరైనది కాదన్నారు. అడవిలో ఉన్న సహజ వనరులు ఖనిజ సంపద నిక్షేపాలు కాజేసి బడా కంపెనీలకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని విమర్శించారు. కాశ్మీర్ పర్యటనలో ఉన్న 27 మందిని ఉగ్రవాదుల హత్య చేస్తే హత్య చేసిన ఉగ్రవాదులను కేంద్రం ఇప్పటివరకు పట్టుకోలేదని, ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనపరచుకోలేదని, ఏం సాధించారని యుద్ధం ఆపేశారని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్యం కూని అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్కౌంటర్ విషయాలను ప్రజలకు, అఖిలపక్షానికి వివరించాలని, పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం వన్, టూ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వినోద్ నాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ తరహాలో రేవంత్ పాలన..

### కాంగ్రెస్ హయాంలో వేగంగా ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి
### నీలం మధు ముదిరాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 23 మే

మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనకు హాజరు..హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి బస్వేశ్వర విగ్రహం,కేంద్రీయ విద్యాలయం,బహిరంగ సభలకు హాజరైన నీలం.. మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రగతిని మరింత ముందుకు తీసుకొని వెళుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్



పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఆ య కార్యక్రమాలలో మంత్రులు దామోదర రాజనరసింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి,లక్ష్మికాంత్ రావు, మదన్ మోహన్ రావు,మాణిక్ రావు,టీజీఐఐసి చైర్మన్ నిర్మలా రెడ్డి,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, స్థానిక ఇంచార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్ గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. జహీరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన బసవేశ్వర విగ్రహంతో పాటు కేంద్రీయ విద్యాలయ ప్రారంభోత్సవం, మహిళా స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలన గుర్తు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆనాడు ఇందిరమ్మ దయతో ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి మరిన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు.

## గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే23 (సాక్ష్యం న్యూస్):**

ఈ నెల 25వ తేదీన జరగనున్న గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ఎస్పీ. సుధీర్ రాంనాథ్ కేకన్,



రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ లతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు అప్షన్ల కింద అవకాశం కల్పించి జిల్లా లో( 152) మంది ఈ పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను కల్పించాలని, వైద్య సిబ్బంది సరిపడా ఔషధాలతో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని, ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, మహబూబాబాద్ టౌన్ సి.ఐ పి.సర్వయ్య, కలెక్టరేట్ ఏ.వో పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సంఘ సేవకురాలు నిర్మల రెడ్డికి ఘన సన్మానం

సికింద్రాబాద్, సాక్ష్యం, మే 23:

ప్రముఖ సంఘ సేవకురాలు.. గాదె నిర్మలా రెడ్డి నాచారం మహిళా జేఏసీ లో చేరిక సందర్భంగా.. నాచారం లోని కార్యాలయం లో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ నెల 27 వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహించబోయే రమాబాయి అంబేద్కర్ వర్ధంతి, స్త్రీ వాద రచయిత చలం జయంతి రోజున మహిళా జేఏసీ ఆవిర్భావ సభ, నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.



## ప్రాథమిక పాఠశాల విద్య నాణ్యతను మెరుగుపరచడం" కోసం శిక్షణ కలెక్టర్

### ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించే బృహత్తర కార్యక్రమం
### ఉపాధ్యాయులకు శిక్షణ, వృత్తి నైపుణ్యాల పెంపు

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 23 మే:

ఒకటి నుండి 5 తరగతి వరకు విద్యార్థిని



విద్యార్థులకు ప్రాథమిక స్థాయి గుణాత్మక విద్య అందించేందుకు ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి మరియు తాజా విద్యా పరిణామాలతో ముందుకు పోవాలన్నారు పాపన్నపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలు పెంపొందించే దిశగా ఐదు రోజులపాటు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా నైపుణ్యత గల జిల్లా రిసోర్స్ పర్సన్స్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సామర్థ్యాలను మెరుగుపరచడానికి, , కొత్త బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడానికి మరియు వారి వృత్తిపరమైన నైపుణ్యాన్ని స్థిరంగా పెంచడానికి బృహత్తర కార్యక్రమం ఈ శిక్షణ అని తెలిపారు.ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి వచ్చే విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాల దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాల మెరుగున దిశగా ముందుకు పోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్, 23 మే:

శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి సమా వేస హాల్ నందు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఖరీఫ్ సీజన్ నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ జాయింట్ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ ప్రారంభానికి ముందు క్షేత్రస్థాయిలో టాస్కోర్స్ బృందాలను ఏర్పాటు చేసి విత్తన షాపులపై నిరంతర తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలను అడ్డుకట్ట వేసి నాణ్యమైన విత్తనాలతో రైతులకు




అందించి సమృద్ధిగా పంటలు పండించుకునేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంగా విత్తన షాపులను తనిఖీ చేసినప్పుడు సర్టిఫికెట్, కంపెనీ లైసెన్స్, విత్తనాల నాణ్యత వీటన్నిటిని నియమ నిబంధనలను పరిశీలించాలన్నారు. ఏ ఒక్కటి సరిగా లేకపోయినా సంబంధిత పోలీస్ యంత్రాంగం వివిధ సెక్షన్ల ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు రైతులు సీజన్ ప్రారంభం అయినప్పుడు నుంచి వరి విత్తనాలు కొనుగోలుకై ఎక్కువ మొగ్గుచూపుతారని ప్రభుత్వం ద్వారా మంజూరైన సబ్సిడీ విత్తనాలను అందుబాటులో ఉంచుకోవాలని రైతులు దళాలను నమ్మి నకిలీ విత్తనాలను కొని మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ వ్యవసాయ శాఖల దేనిని వివరించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు నకిలీలు వస్తాయని అప్రమత్తంగా ఉండాలన్నారు అనంతరం అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం నకిలీ విత్తనాలను అడ్డుకట్ట వేసేందుకు వ్యవసాయ శాఖ ద్వారా సమన్వయంతో పని చేస్తామని అన్నారు. గతంలో నమోదైన కేసుల వివరాలను కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. నగేష్ జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, పోలీస్ యంత్రాంగం తరపున సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు

## ప్రత్యేక అధికారులు కొనుగోళ్ల కేంద్రాల తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### ధాన్యం కొనుగోళ్ల జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులు కృషి చేయాలి,
### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 23 (సాక్ష్యం న్యూస్):

ప్రత్యేక అధికారులు కొనుగోళ్ల కేంద్రాల





తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులు కృషి చేయాలన్నారు, జిల్లా కలెక్టర్. శుక్రవారం సిరోలు, కురవి, మహబూబాబాద్ మండలం కొత్తూరు, అయ్యగారి పల్లి, నేరెడ, కురవి, మాదాపురం, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన దాన్యం, ఇంకా రావాల్సిన దాన్యం, మిల్లులకు తరలించిన వివరాల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు, కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన సంబంధిత సెంటర్ నిర్వాహకులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య వర్షాలు పడే అవకాశం ఉందని అందుకు తగిన ఏర్పాట్లను సెంటర్ నిర్వాహకులు రైతులకు కల్పించాలని, రైతును కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు, గన్ని సంచులు, టార్పాలిన్స్, తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు, జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అన్లోడ్ చేసిన లారీలను అవసరం ఉన్న చోటకు వెంట వెంటనే పంపాలని తద్వారా ఎక్కడ రైతులు ఇబ్బంది పడకుండా ఉంటారని సూచించారు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ, లారీ కాంట్రాక్టర్స్, రైస్ మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు సంబంధిత క్లస్టర్ సిబ్బంది, అందరూ సమన్వయంతో ఉండాలన్నారు, ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ సందర్శనలు చేసి ఎలాంటి జాప్యం లేకుండా వారం రోజుల లోపు జిల్లాలోని ధాన్యం కొనుగోల లక్ష్యం చేరుకోవాలని ఆయన తెలిపారు, కొనుగోలు చేసిన ధాన్యముకు సంబంధించి రైతు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి వారికి డబ్బులు వెంటనే పడే విధంగా వ్యవసాయ శాఖ సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్లు, విజయ, రాజేశ్వరరావు, పున్నం చందర్, తదితరులు ఉన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన సంఘ సేవకులు

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన (పేర్క) సుబ్బురి మాధవి మహేష్ దంపతుల కూతురు నాగేశ్వరి వివాహానికి పుస్తె మెట్టెలు బహూకరించిన బదుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు



కాంగ్రెస్ నాయకులు హిందూ బీసీ నాయకులు. ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ బండారి క్రాంతి చేతుల మీదుగా పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజీ ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు బిజి ఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్ మాజీ సర్పంచ్ ఆకుల నర్సింలు మాజీ ఎంపిటిసి ఆనంద్ యాదవ్ మాజీ ఉప సర్పంచ్ కొండలు హిందూ బిసి మహాసభ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెద్ద నరసన్న శేఖర్ సుబ్బురి సందీప్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు

**ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**

**ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 23 (సాక్ష్యం న్యూస్):

జిల్లాలో కల్తీ ఎరువులు, అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,





ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కలెక్టరేట్,ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు, చేయడం జరిగిందని,ధాన్యం కొనుగోళ్ల, రవాణాలో వేగవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్, తో కలిసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు, ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్య స్థానం లోనే ఉండాలని, ఇలాంటి విపత్తుకర సంఘటనలు వచ్చిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, ముందస్తు ప్రణాళిక ప్రకారం వాగులు, చెరువులు, వంకలు, తదితర ప్రదేశాలను సందర్శించాలని, గత వరదల నేపథ్యంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, వాతావరణ పరిస్థితుల కారణంగా ఏదైనా సహాయక చర్యలు అవసరం అయితే,, జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నెంబర్, 7995074803 లో సంప్రదించాలని ఆయన కోరారు, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని విభాగాల అధికారులు తాసిల్దారులు పనిచేయడం జరుగుతుందని, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించాలని, సూచించారు, వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని, రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు, రెండు మూడు రోజుల్లో జిల్లాలోని లక్ష్యం పూర్తిచేయాలని ఆదేశించారు, గత రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాల సూచన ఉన్నందున స్థానిక మండల అధికారులు రైతులకు మీడియా మిత్రులకు సమాచారం అందిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు, సూపరిడెంట్ ఆఫ్ పోలీస్, సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేస్తామని అన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫోన్ నెంబర్ 8712656922 లో సంప్రదించాలని ఆయన సూచించారు, పోలీస్ యంత్రాంగం కల్తీ ఎరువులు, వాతావరణ పరిస్థితులు, ధాన్యం కొనుగోలు, అన్ని అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ మరియన్న, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అన్ని మండల కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న లారీ: ఆరుగురు దుర్మరణం

ఒంగోలు,మే 23(సాక్ష్యం): ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు- వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉ ందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్టమార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు- చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు.

## లిక్కర్ స్కామ్‌లో జగన్‌పై నిందలు

### లేనిపోని ఆరోపణలతో అబద్దాలు
### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సాకే శైలజానాథ్

అమరావతి,మే 23(సాక్ష్యం): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైఎస్ జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించిన ఆయన.. జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం అక్రమాలపై ఆధారాలు చూపాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు.. దీనిపై ఏమీ సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు చేతులు ఎత్తేశారని సెటైర్లు వేశారు.. నిజంగా డేటా డిలిట్ చేస్తే దాని వెనుక మొత్తం డిపార్ట్‌మెంట్ ఉన్నట్టే కదా..? అని ప్రశ్నించారు. ఆధారాల్లేవని ఒకవైపు చెప్తూనే మరోవైపు బ్యాక్‌ఎండ్ లో ఉన్నాయని రాశారు. అంటే బ్యాక్‌ఎండ్‌లో మీకు కావాల్సినట్టు ఆధారాలు తయారు చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. మద్యం కేసులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ఒక్కొక్కరు ఒక్కో రీతిలో ఆరోపణలు చేశారని శైలజానాథ్ ఫైర్ అయ్యారు.. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే బేవరేజ్ కార్పొరేషన్ అధికారులందరి మీదా ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. డిస్టలరీల మీద కూడా కేసులు పెట్టి ఎందుకు విచారణ చేయలేదు..? అని నిలదీశారు. ఆధారాలు లేకుండా కట్టుకథలు చెప్పటం మానాలని సూచించారు. ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు జనాన్ని మోసం చేసినందునే వచ్చే నెల 4వ తేదీన వెన్నుపోటు- దినాన్ని నిర్వహిస్తున్నాం అని ప్రకటించారు. నిన్నటి ప్రెస్‌మీట్ లో జగన్ వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కడప జిల్లాలో దారుణ ఘటన

### నాలుగేళ్ల బాలికపై అత్యాచారం..హత్య

కడప,మే 23(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణం వెలుగు చూసింది.. కడప జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి.. ఆపై హత్య చేశాడో కామాంధుడు. చిన్నారిని అత్యాచారం చేసి.. హత్య చేసి.. ఆ తర్వాత కంపచెట్లలో పడేసి వెళ్లిపోయాడా దుండగుడు. శుక్రవారం నాడు నాలుగేళ్ల చిన్నారిని రేప్ చేసి.. చంపి ముళ్లపొదల్లో వేసిన దారుణ ఘటన మైలవరంలోని కంబాలదిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. జమ్మలమడుగు మండలం మొరగుడి గ్రామానికి చెందిన ఓ వివాహ కార్యక్రమానికి వచ్చిన ఓ యువకుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు- స్థానికులు తెలిపారు. ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని మైలవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే, నిందితుడిని ఎన్ కౌంటర్ చేయాలని స్థానికులు డిమాండ్ చేసారు.. చిన్నారిని రేప్ చేసి హత్య చేసిన ఘటనపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ మధ్యకాలంలో కొంతమందిలో మానవత్వం పూర్తిగా నశించిందన్న ఆమె.. ఇటు-వంటి వారిని ప్రభుత్వం క్షమించదని హెచ్చరించారు.. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేశాం.. ఇటు-వంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది... ఎవరైనా బాలికలను టచ్ చేయాలంటే వణికేలా యాక్షన్ ఉ ంటుందన్నారు.

## మునిగిపోతున్న నావ..వైకాపా

### ఢిల్లీ కన్నా ఎపి లిక్కర్ స్కామ్ పెద్దది
### మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు

భీమవరం,మే 23(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ.. వచ్చే ఎన్నికలలో ఆ పార్టీకి ఆరు సీట్లు- కూడా రావన్న భయం వైసీపీ నేతలకు పట్టుకుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు కంటే ఏపీ లిక్కర్స్ స్కాం కేసు చాలా పెద్దదని ఆరోపించారు.. మభ్యపెట్టడం మాయ చేయడం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నైజమని దుయ్యబట్టారు.. రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. ఇరిగేషన్ వ్యవస్థ ను భ్రష్టు పట్టించిన చరిత్ర వైసీపీదే అన్నారు.. త్వరలో గోదావరి జిల్లాలో ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికరిస్తామని వెల్లడించారు.. రాడార్ తో సర్వే చేసి డీపీఆర్ రిపోర్టులు సిద్ధం చేస్తున్నాం.. కూటమి ప్రభుత్వం రైతుల పక్ష పాత ప్రభుత్వం ధాన్యం కొని 48 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం అన్నారు.. నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో డ్రైన్ తవ్వక పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వెల్లడిస్తూ.. గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు..

## లిక్కర్ కేసులో జగన్‌క జైలు తప్పదు

కడప,మే 23(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో కాకరేపుతోన్న లిక్కర్ స్కాం కేసులో ప్రభుత్వ విప్, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. లిక్కర్ స్కాం కేసులో మాజీ సీఎం వైఎస్ జగన్ జైలుకెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు.. రాష్ట్ర పరిస్థితి, లిక్కర్ స్కాంకు సంబంధించి మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్న ఆయన.. వైఎస్ జగన్ గత ఐదేళ్లలో చేసిన అప్పులు ప్రస్తుత రాష్ట్ర పరిస్థితికి అద్దం పడుతోందన్నారు.. అయినా, బీజేపీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. ఈ కేసులో జగన్ తప్పించుకోలేరని, వైఎస్ జగన్ జైలుకెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి తప్పదని జోస్యం చెప్పారు..

# ఐదేళ్ల జగన్ హయాంలో ఎన్నడూ లేని విధ్వంసం

- దీన్నిచక్కబెట్టేందుకు కనీసం పదేళ్లు పట్టేలా ఉంది
- ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేస్తూ వెళుతున్నాం
- 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు
- బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు
- కేంద్రం అనుమతివ్వగానే పనులు ప్రారంభిస్తాం
- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఎపిని మార్చబోతున్నాం
- అమరావతిని రాజధానిగా నోటిఫైచేయాలని కోరాం
- మీడియా సమావేశంలో చంద్రబాబు వెల్లడి



న్యూఢిల్లీ,మే 23(సాక్ష్యం): వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముందెన్నడూ లేని విధంగా విధ్వంసం జరిగిందని ఆంధ్రప్రదశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ చేసిన విధ్వంసానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే పదేళ్లు పడుతుందని తెలిపారు. ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమకు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీలు అవుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రాష్ట్ర సమస్యలను ఆయన కేంద్ర మంత్రులకు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం రాత్రి ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరంపై సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు చేస్తున్నాం. డయాఫ్రమ్ వాల్‌ను వైసీపీ ప్రభుత్వం నీళ్లలో కలిపేసింది. నాణ్యతలో రాజీపడకుండా పోలవరం నిర్మిస్తాం. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ అభ్యంతరం ఉండదు. బనకచర్ల ప్రాజెక్టకు రూ. 80 వేల కోట్లు ఖర్చు అవుతుంది. బనకచర్ల ప్రాజెక్ట్ ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది. సముద్రంలోకి వెళ్లే నీళ్లనే బనకచర్లకు మళ్లిస్తాం' అని అన్నారు. అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 గురించి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఏపీలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరామన్నారు. సంపద సృష్టించాలంటే కొత్త విధానాలు తీసుకురావాలన్నారు. ఆర్థిక సాయం మాత్రమే కాదు.. అనుకూలమైన ప్రతిపాదనలు కూడా కావాలని అడిగినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి 10ఏళ్లు పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో పెట్టి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ. 1.20లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. దిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నా. సూర్యఘర్ కింద 35లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 10వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం. సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. మా ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి. రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీని కోరాం. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన రాజ్‌నాథ్‌సింగ్‌కు అభినందనలు తెలిపాను. జగ్గయ్యపేట-దోలకొండ క్లస్టర్‌లో 6వేల ఎకరాలు అందుబాటులో ఉ ంది. ఈ క్లస్టర్‌లో మిసైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాం. లేపాక్షి- మడకశిర క్లస్టర్‌లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రం ఏర్పాటు- చేయాలని కోరాం. విశాఖ- అనకాపల్లి క్లస్టర్‌లో నేవల్ ఎక్స్‌పరిమెంట్ కేంద్రాలు ఏర్పాటు- చేయాలని కోరాం. కర్నూలు- ఓర్వకల్లు క్లస్టర్‌లో మిలిటరీ డ్రోన్లు, రోబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెట్స్ తయారీ చేయాలని కోరాం. తిరుపతి ఐఐటీ-లో డీఆర్‌డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టాలని కోరాం. మా ప్రతిపాదనలకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరితే పరిశీలిస్తామని చెప్పారు. కుసుమ్ కింద 2వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతిచ్చింది. ఏపీ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారబోతోంది. గ్రీన్ ఎనర్జీ ద్వారా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు వీలవుతుందని బాబు అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లు- ఖర్చవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. సముద్రంలో కలిసే నీళ్లను పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తరలిస్తాం. కేంద్రం అనుమతి ఇవ్వగానే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. నిధులు ఇవ్వాలని ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరాం' అని చంద్రబాబు తెలిపారు.

# కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు

- జితేంద్ర సింగ్‌తో భేటీ..అంతరిక్ష తయారీ ఆవిష్కరణపై చర్చ
- రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పణ
- సిఆర్ పాటిల్‌తో భేటీలో బనకచర్లపై ప్రత్యేకంగా చర్చ
- గోదావరి మిగులు జలాలు వాడుకోవడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి



న్యూఢిల్లీ,మే 23(సాక్ష్యం): హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశం చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉ ందన్నారు. కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన విధంగా భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం- బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు. శు క్రవారం ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు. సిఎం వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, చందరశేఖర్, ఎంపి లావు కృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

## ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

### పౌరసరఫరాల భవనం తెలంగాణకు అప్పగింత
### వివాదాలు లేకుండా చర్చించుకోవాలని నిర్ణయం

విజయవాడ,మే 23(సాక్ష్యం): నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉ మ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాలన్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోర్ట్ చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ప్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు



జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు- వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉ ండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజీ మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు. కాకినాడ నుంచి పిలిప్పిన్ కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాల మీద చర్చించాం. ఆస్తుల బదిలీ జరగాల్సిన అవసరం ఉంది. రైతాంగానికి మేలు జరిగేలా ఆహార భద్రతలో లోపాలు లేకుండా చెయ్యాలని ఉద్దేశ్యం. జూన్ 12 నుంచి పాఠశాలల్లో సన్న బియ్యం అందించనున్నాం. ఎక్స్ పోర్ట్ మీద కూడా చర్చించాం... వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉ ండాలనేది మా ఉద్దేశ్యం అని మంత్రి వ్యాఖ్యానించారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

### వేకువ జాము కావడంతో తప్పిన ముప్పు

విశాఖపట్టణం,మే 23(సాక్ష్యం): ఉక్కునగరం విశాఖ స్టీల్ ప్లాంట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్ఎంఎస్-2 లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన స్టీల్ ప్లాంట్ అగ్నిమాపక సిబ్బందిమంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆస్తి నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. శు క్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. అయితే ప్రమాద సమయంలో కార్మికులు విధుల్లో లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. అగ్నిప్రమాదం తెల్లవారుజామున జరగడంతో కార్మికులు విధులకు హాజరు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై స్టీల్ ప్లాంట్ అధికారులు ఇంతవరకూ స్పందించలేదు. ఆస్తి నష్టం ఏ మేర జరిగిందనే విషయాలు తెలియరాలేదు. దీనిపై అధికారులు అంచనా వేస్తున్నారు. స్టీల్ ఎ÷-లాంట్ ఎస్ఎంఎస్-2లో ద్రవపు ఉక్కు ప్రమాదాలు జరుగుతుంటాయని కార్మికులు చెబుతున్నారు. అయితే ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఒకవైపు కార్మికులు చేస్తున్న దీక్ష.. మరోవైపు ఈ ప్రమాదం జరగడం.. సమయానికి కార్మికులు విధులకు వెళ్లకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. కాగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు సమ్మె చేపట్టారు. మంగళవారం నుంచి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు సంఘీభావంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సైతం ఒకరోజు సమ్మె చేపట్టారు. ఉ ద్యోగులకు నోటీసులు.. కార్మికుల తొలగింపునకు నిరసనగా విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్‌లో ఉ న్న వేతనాలను తక్షణం చెల్లించాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు- ప్రకటించాలన్న డిమాండ్లతో కార్మికులు సమ్మెకు దిగారు. మరోవైపు కార్మికులకు మద్దతుగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. స్టీల్ ప్లాంట్‌లో విధుల నుంచి తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతోపాటు- వారి డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలని షర్మిల డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు మద్దతుగానే తాను నిరాహార దీక్షకు దిగినట్లు తెలిపారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న షర్మిల.. స్టీల్ ప్లాంట్ వద్ద దీక్ష ప్రారంభించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్న కార్మికులకు ఆమె మద్దతు తెలిపారు.

## ఆడపడుచు వివాహానికి ఆర్థికసాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

– మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామంలో సాకలి లింగం స్వప్న కూతురు పూజ వివాహానికి ఆపద్బాంధవుడు, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల.రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, నాయిని వేమారెడ్డి, నాయిని రామ్ రెడ్డి, చరివిరాల అశోక్ గుప్త, కుమ్మరి వీరేశం, చిక్కుడు కృష్ణ, ఊట్ల శ్రీనివాస్, సాకలి ప్రసాద్, బొగ్గుల కుమార్, చిక్కుడు గోపాల్, శివంపేట్ నారాయణ, శివంపేట్ సాయిలు గౌడ్, కందేగారి కృష్ణ, బొగ్గుల శ్రీకాంత్, గంట శ్రీనివాస్, బొగ్గుల ప్రభాకర్, గ్రామస్తులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వధూ వరువులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ నియోజకవర్గ ఇంచార్జ్



**సాక్ష్యం న్యూస్ మే 23 తొర్రూరు ప్రతినిధి** పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలోని తొర్రూర్ మండలం ఫత్తేపురం కళ్యాణ ఫంక్షన్ హాలులో నిర్వహించబడిన వివాహ మహోత్సవాల్లో పాల్గొన్నారు. వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖశాంతులతో కొనసాగాలని ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ద్వారా పరస్పరం ప్రజల మధ్య అనుబంధం పెరిగేలా చూసే విధిగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంలో వివాహవేడుకలో పాల్గొన్న ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి, వారి సంతోషాలను పంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. వివాహం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైనది దాన్ని సమర్థవంతంగా జరుపుకోవడం ప్రతి కుటుంబానికి గౌరవమైన విషయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని వధూవరులను అభినందించారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఅనాధలకుఅన్నదాన కార్యక్రమం



**జనగామ జిల్లా బ్యూరో.మే23 సాక్ష్యం న్యూస్ :** జనగామ పట్టణానికి చెందిన మేడిపల్లి కళ్యాణ్ జయంతి సందర్భంగా వారి అన్న మేడిపల్లి కార్తిక్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జనగామ రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తన తమ్ముడిని స్మరించుకోవడం జరిగింది.జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ మేడిపల్లి కళ్యాణ్ చేంజ్ సందర్భంగా అన్నదానం నిర్వహించిన కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు యువత పెద్ద ఎత్తున పుట్టినరోజు పెళ్లిరోజు మరియు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వం అని చాటుకుంటున్నారని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి స్నేహితులు కార్తీక్, సోహెల్, విజయ్, పవన్, లింగం, చింటూ, శ్రీకాంత్, జంపి, అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తిక్, మహమ్మద్ ఆఫ్రోజ్, మహమ్మద్ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలోని తొర్రూర్ మండలం ఫత్తేపురం కళ్యాణ ఫంక్షన్ హాలులో శుక్రవారం రోజున నిర్వహించబడిన వివాహ మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను వారు స్వయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖశాంతులతో కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు..వివాహ వేడుకల్లో పాల్గొనడం ద్వారా ప్రజల మధ్య అనుబంధం పెరిగేలా చూసే తన విధిగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. ఒక్కొక్క కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి, వారి సంతోషాలను పంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. వివాహం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైన క్షణమని, దాన్ని సమర్థవంతంగా జరుపుకోవడం ప్రతి కుటుంబానికీ గౌరవమైన విషయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని వధూవరులను అభినందించారు. నియోజకవర్గ ప్రజలతో నిత్యం సాన్నిహిత్యాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో ఈ తరహా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ కార్ ఢీకొని ప్రమాదవశాత్తు మృతి



**మాచారెడ్డి సాక్ష్యం న్యూస్: మే 23.** ఫిర్యాది దారు కుంచం లావణ్య భర్త పేరు, శ్రీనివాస్ గ్రామం పాల్వంచ తన తండ్రి మాస్తు చిన్న సిద్ధయ్య తండ్రి రాజయ్య వయస్సు (57) కులం మాల ఈ నెల 22 నాడు రాత్రి 10 గంటలకు పాల్వంచ మర్రి నుండి తన సైకిల్ పై పాల్వంచ కు వెళుతుండగా కామారెడ్డి వైపు నుండి వస్తున్న కార్ డ్రైవర్ అతివేగం అజాగ్రత్తగా నడుపుతూ సైకిల్ ను ఢీకొట్టడంతో చిన్న సిద్దయ్య కు బలమైన గాయాలు అవడం వలన చనిపోయినాడని దరఖాస్తు రాగా కేస్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## మరిపెడ మున్సిపాలిటీలో ఘనంగా తిరంగ యాత్ర

– తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసిన ఉగ్రమూకల దాడులు – కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 23 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఘనంగా తిరంగ యాత్రను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రమూకలు చేసిన దాడులు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని రాంబాబు అన్నారు.జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూమరిపెడ బీజేపీ మండల అధ్యక్షుడు గంగాధర్ఆధ్వర్యంలో కార్గిల్ సెంటర్ నుండి రాజీవ్ గాంధీ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ పహల్గామ్ లో ఉగ్రవాదులు చేసిన దాడిలో పలువురు మృతి చెందగా కొంతమంది పర్యాటకులు గాయాల పాలు కావడం తీవ్ర బాధాకరం.ఉగ్ర మూకల రూపంలో ఉన్న మత ఉన్మాదులు ఇస్లామిక్ తీవ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లో అస్థిరత సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవడం కోసం పర్యాటకులపై ఉగ్రదాడులకు పాల్పడడం విచారకరం. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. ఈ ఘటనకు కారణమైన ఏ ఒక్కరిని నరేంద్ర మోదీ ప్రభుత్వం వదిలిపెట్టదు. ఈ మారణ హోమానికి సమాధానం చెప్పి తీరుతుంది. ఏ ఒక్క తీవ్రవాది కూడా ప్రాణాలతో మిగిలి ఉండరు. అని ముక్తకంఠంతో ఖండించారు. ఇకపై భారత్ పై కన్ను వేయాలన్న శత్రువుల గుండెల్లో ఉగ్రముఖ వెన్నులో వణుకు పుట్టే విధంగా ప్రతికారాం తీసుకుంటుందని హెచ్చరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా వెళుతున్నాం కాబట్టే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే దేశం ఉంది పది నిమిషాలు సిద్ధాంతాన్ని పక్క పెడితే ప్రపంచ చిత్రపటంలో పాకిస్తాన్ అనే దేశం నామరూపాలు లేకుండా భారతదేశ హిందువులు చేయగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్, గంధసిరి వెంకన్న, భూక్యా సుధాకర్, సతీష్ ,సురేందర్, నరేష్, రవి ,జగన్, రామ్మూర్తి ,రమేష్ ,జిత్తు శ్రీను, భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జ్లు సీనియర్ నాయకులు, యువ మోర్చా జిల్లా నాయకులు యువమోర్చా వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో కనుమరుగవుతున్న ప్రభుత్వ పాఠశాలలు

– విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి – బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**మిర్యాలగూడ డివిజన్ మే 23 (సాక్ష్యం న్యూస్)** పేదవాడు చదువుకోవాల్సిన ప్రాథమిక విద్య కనుమరుగవుతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం నల్గొండ జిల్లాలో సుమారు 298 ప్రభుత్వ పాఠశాలలను మూసివేతకు కారణమవుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దవలసిన విద్యాశాఖ అధికారులే ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలకు కొమ్ముకాస్తూ విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలను నిర్వీణ్యం చేసింది విద్యాశాఖ అధికారులు పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్రలో భాగంగా విద్యాశాఖ అధికారులు నడుచుకుంటున్నారు నల్గొండ జిల్లాలోని 298 ప్రభుత్వ పాఠశాలలో మూతివేతకు గురవుతున్న అంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి తలుచుకుంటే బాధ కలుగుతుందని అని అన్నారు పేదవాడు లక్షల రూపాయలు పెట్టి ప్రైవేటు పాఠశాలలలో చదువుకునే స్తోమత లేని పేద విద్యార్థులు ఎక్కడ చదువుకోవాలని ఆయన ప్రశ్నించారు జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వలన ఎంతోమంది పేద విద్యార్థులు విద్యకు దూరమై పరిస్థితి నెలపొందని ఆయన హెచ్చరించారు ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచన చేసి ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది లేదా విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## సరస్వతీ రవి కాళేశ్వరం పుష్కరాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

**మిర్యాలగూడ డివిజన్ మే 23 (సాక్ష్యం న్యూస్)** మిర్యాలగూడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియచేయునది ఏమనగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే సరస్వతి నది



కాళేశ్వరం పుష్కరాలకు మన మిర్యాలగూడ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్ లు శనివారం తేదీ 24.05.2025 మరియు ఆదివారం 25/5/25 నాడు (పుష్కరాలకు చివరి 2 రోజులు మాత్రమే) సాయంత్రం 7 గంటలకు బయలుదేరును పెద్దలకు 1500/- మరియు చిన్నలకు 800/- కావున ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకోగలరు. నోట్ 30 మంది భక్తులు ఉన్నచో బస్ నడుపబడును.యాత్ర లో దర్శించబడు ప్రదేశాలు 1) సరస్వతి పుష్కర స్నానం 2) కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం 3) ఘనపూర్ (ఘనేశ్వరాలయం) 4) రామప్ప 5) వేయి స్తంభాల గుడి 6) భద్రకాళి ఆలయం ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు....బుకింగ్ కొరకు సంప్రదించ వలిసిన నెంబర్లు .. :..........9298008888 సోమయ్య : 9502500357 శ్రీనివాస్ : 8106688736 నారాయణమ్మ : 7036632277.

## అప్పు తీర్చలేని పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన నూనెముంతల యాదగిరి గారు తనకున్న రెండున్నర ఎకరాల భూమితో పాటు మరో రెండున్నర ఎకరాలను కౌలుకు తీసుకొని పత్తి, మిరప పంటలు సాగు చేస్తున్నాడు, పెట్టుబడి కోసం రూ.8 లక్షలు అప్పు చేయగా, ఆశించిన దిగుబడి రాలేదని అప్పులు తీర్చలేనని మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వెల్ది గ్రామానికి వెళ్లి మరణించిన యాదగిరి గారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవాలకు హాజరైన నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి







**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం ఔసాల్ తండా, పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలోని ఫంక్షన్ హాల్, రాయపర్తి మండలం జగన్నదపల్లి దుబ్బ తండా, గుబ్బడి తండా, వరంగల్ ఉప్పరిపల్లి క్రాస్ రోడ్డు లో ఉన్న ఫంక్షన్ హాల్లో శుక్రవారం రోజున నిర్వహించబడిన పలు వివాహ మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను వారు స్వయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖశాంతులతో కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు.. వివాహ వేడుకల్లో పాల్గొనడం ద్వారా ప్రజల మధ్య అనుబంధం పెరిగేలా చూసే తన విధిగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. ఒక్కొక్క కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి, వారి సంతోషాలను పంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. వివాహం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైన క్షణమని, దాన్ని సమర్థవంతంగా జరుపుకోవడం ప్రతి కుటుంబానికీ గౌరవమైన విషయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని వధూవరులను అభినందించారు. నియోజకవర్గ ప్రజలతో నిత్యం సాన్నిహిత్యాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో ఈ తరహా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతోందని వారు స్పష్టం చేశారు..

## నీటి కష్టాలు తీర్చాలని మున్సిపల్ కమిషనర్ కోరిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు

**కామారెడ్డి టౌన్ సాక్ష్యం న్యూస్: మే 23** కామారెడ్డి 19వ వార్డులో పలు కాలనీలో నూతనంగా గోదావరి జలాల కొరకు పైపులైన్లు వేయుటం కొరకు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది 19వ వార్డులో ఆదర్శనగర్ కాలనీ రాజీవ్ నగర్ మరియు సైలని బాబా గుమస్తా కాలనీలో నీటి సమస్య చాలా ఇబ్బందికరంగా ఉన్నందున పై కాలనీలో గోదావరి జిల్లా పైప్ లైన్లు లేనందున మున్సిపల్ కమిషనర్ గారు చొరవ తీసుకొని పైపులైన్లు వేయించి నీటి కష్టాలు తీర్చాలని గోదావరి జలాలను మిషన్ భగీరథ పథకం కింద పైప్ లైన్ ల కొరకు సర్వే చేయించి అతి తొందరగా పనులు చేపట్టగలరని మున్సిపల్ కమిషనర్ కు కామారెడ్డి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తో మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.



# ప్రజాసమస్యలు పరిష్కారం చేసే సీఎంకు భయమెందుకు

– ముందస్తుగా సిపిఎం అక్రమంగా నాయకులను అరెస్టు చేయడం సిపిఎం పార్టీ ఖండిస్తుంది



**నారాయణఖేడ్ మే 23( సాక్ష్యం న్యూస్ )** ఈ సందర్భంగా నారాయణఖేడ్ సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల సమస్యలపై అలాగే కార్మిక సమస్యలపై వినతి పత్రాలు సమర్పించడానికి సిద్ధమైన నాయకులను ఈరోజు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదు సిపిఎం పార్టీ ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై కార్మికుల ఎదుర్కొన్న సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుంది నిమ్జ్ పేరుతో జహీరాబాద్ లో కొన్ని గ్రామాల రైతుల నుండి వ్యవసాయ భూములు లాక్కోవడం జరిగింది దానిమీద పెద్ద ఎత్తున పోరాటం చేసిన ఘనత సిపిఎం పార్టీకి ఉంది గతంలో నిమ్జ్ భూముల్లో భూములు కోల్పోయిన వారికి నాలుగింతలు రేటు కట్టించాలని గత ప్రభుత్వం మంత్రులను అడ్డుకోవడం జరిగింది ఆ భయంతోనే ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి గారు సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేర్పించడం జరుగుతోంది కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అంటుంది కానీ ప్రజల వద్దకు పాలన వెళ్లట్లేదు గత ప్రభుత్వం నిరంకుశత్వం ఏదైతే చేసిందో ఈ ప్రభుత్వం కూడా అలాగే వ్యవహరిస్తుంది ప్రజల పట్ల పోరాటాల పట్ల ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తే ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం జరిగింది ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి కాబట్టి ఈరోజు ప్రజల యొక్క సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని లేకుంటే రాబోయే రోజుల్లో రైతులను కార్మికులను ప్రజలను ఐక్యం చేసే సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతుందని అరెస్ట్ చేసిన సిపిఎం మరియు ప్రజాసంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపియం నాయకులు కోటరి నర్సింలు రాఘు పాపయ్య ఉన్నారు.

# గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో సప్లమెంటరీ పరీక్ష తప్పిన విద్యార్థి

**నిజాంసాగర్ మే23 సాక్ష్యం న్యూస్ :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన చింతల శంకర్ నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో చదువుతున్నారు. గత సంవత్సరం సీఈసీ ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ అయ్యాడు. ఈ సంవత్సరం విద్వితీయ సంవత్సరంలో ఎకనామిక్స్ సబ్జెక్టు లో ఫెయిల్ కాగా మిగిలిన అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణత సాధించాడు. అయితే సప్లమెంటరీ పరీక్షల కోసం గత నెల 30వ తేదీ పరీక్ష ఫీజు ఆఖరి రోజు కావడంతో చింతల శంకర్ తండ్రి సాయిలు అదే రోజు గురుకుల పాఠశాలలో మీ ఉపాధ్యాయుడికి ఫోన్పే ద్వారా డబ్బులు చెల్లించారు. అయితే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు కంప్యూటర్ ఆపరేటర్ కు ఫీజు డబ్బులు చెల్లించాలని వారి వద్ద నుంచి అతనికి డబ్బులను ట్రాన్స్ఫర్ చేశారు. అయితే ఎలాగూ సప్లమెంటరీ ఫీజు డబ్బులు చెల్లించామని ధీమాలో వీళ్లు ఉండగా హాల్ టికెట్ కోసం ఫోన్ చేయడంతో ఈనెల 20వ తేదీన హాల్ టికెట్ గురుకుల పాఠశాలకు వచ్చి తీసుకెళ్లాలని సూచించారు. తీరా హాల్ టికెట్ కోసం విద్యార్థి శంకర్ తో పాటు తండ్రి సాయిలు గురుకుల పాఠశాలకు రావుగా ఎక్కడో చిన్న పొరపాటు జరిగిందని మీ విద్యార్థి హాల్ టికెట్ రాలేదని ఫీజు డబ్బులు చెల్లించలేదని సమాధానం చెప్పారు దీంతో వాళ్లు రోదించసాగారు ఈ విషయమై ప్రిన్సిపాల్ కు ఫోన్ చేసి అడగగా ఎక్కడో చిన్న పొరపాటు జరిగిందని జిల్లా నోడల్ ఆఫీసర్ కు మాట్లాడాలని మీరు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయానికి వెళ్తే సమస్య పరిష్కారి పరిష్కారం అవుతుందని దాటవేశారు. ఈ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలో తమ కుమారుడు ఎకనామిక్స్ పరీక్ష వ్రాయకపోతే ఒక సంవత్సరం వృధా అవుతుందని ఫలితంగా ఒక్క సంవత్సరం ఇంటి వద్ద ఉంటూ చదువులను మర్చిపోయి పక్కదారి పట్టే అవకాశం ఉందని ఎలాగైనా తమ కుమారునికి పరీక్ష వ్రాసేలా చర్యలు తీసుకోవాలంటూ రోదించ సాగారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.



# కార్పొరేట్లకు అటవీసంపద అప్పగింతకే మావోయిస్టులు..?

– ఆదివాసులపై ఎన్ కౌంటర్‌లు – మావోయిస్టులు, గిరిపుత్రులపై కాల్పులు ఎవరికోసం

– కర్రేగుట్టలో ప్రజలపై యుద్ధం అపి శాంతి చర్చలు జరగాలి

– సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు బి కిశోర్ డిమాండ్



**కామారెడ్డి సాక్ష్యం న్యూస్ : మే 23.** కార్పొరేట్ల కు అటవీసంపద అప్పగింతకే మావోయిస్ట్ లు,ఆదివాసులపై కేంద్రం యుద్ధం ప్రకటించి మరి ఎన్ కౌంటర్ లు, అణిచివేతలు చేపట్టిందని,మావోయిస్ట్ లు, గిరిపుత్రులపై కాల్పులు ఎవరికోసం చేస్తున్నారో తెలుపాలని కర్రేగుట్టలో ప్రజలపై యుద్ధం అపి శాంతి చర్చలు జరపాలని. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు బి. కిశోర్ డిమాండ్ చేశారు. రామారెడ్డిలో శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతు..! ఛత్తిస్ ఘడ్ అడవుల్లో ఉన్న అటవీ సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ల కు అప్పగించడానికి అక్కడ అడవిని నమ్ముకొని జీవిస్తున్న ఆడవి బిడ్డలు అయినా ఆదివాసులు, వారి కోసం పని చేస్తున్నా మావోయిస్ట్ లను లక్ష్యంగా చేసుకొని కేంద్రం ప్రభుత్వం నిస్సిగ్గుగా "ఆపరేషన్ కగార్" చేపట్టి యుద్ధవాతావరణం సృష్టించి గిరిపుత్రులను, సీపీఐ(మావోయిస్ట్) పార్టీ నేతలు మరియు కార్యకర్తలను భూటకపు ఎన్ కౌంటర్ చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగంప్రకారంగా, చట్టభద్ధంగా పని చేస్తున్నాం అని నీతులు చెప్పే కేంద్రప్రభుత్వం బహటంగా అక్కడి వారిపై డెడ్ లైన్ విధించి కాల్పులకు పాల్పడడం వారిలో ఉన్న కపట ప్రజాస్వామ్యానికి నిదర్శనం అన్నారు. అందులో భాగంగానే అనారోగ్యంతో వైద్యం పొందుతున్న సీపీఐ(మావోయిస్ట్) పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల.కేశవరావ్ ను పట్టుకొని కర్రేగుట్టాల్లో కాల్చిచంపి ఎన్ కౌంటర్ కథలుఅల్లుతున్నారన్నారుమన దేశపౌరులను అమానుషంగా చంపిన పరదేశంపై యుద్ధంకు "సీజ్ ఫైర్" అని, స్వదేశం పౌరులపై మానవత్వం మరిచి భూటకపు ఎన్ కౌంటర్స్ కు పునుకోవడం శోచనీయం అన్నారు. మావోలు శాంతి చర్చలకు సిద్ధం అని కాల్పులకు విరామం ప్రకటించిన కేంద్రం ప్రభుత్వం కర్రేగుట్ట అడవులనే లక్ష్యం కాబట్టి ఏరివేతనే ఎంచుకోవడం ఎం ప్రజాస్వామికం అన్నారు.దేశ పౌరులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజాసంఘాల నేతలు, మేధావులు కేంద్రం అణిచివెతను ఖండించాలని, వ్యతిరేకంగా కేంద్రం దేశపౌరులపై చేపట్టిన అధర్మ యుద్ధనికి వ్యతిరేకంగా నిలబడాలి అని, కేంద్రం పై ఒత్తిడి తేవాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు ఎం. లింబాద్రి,ఎస్. కిశోర్, ఎల్. నరేష్, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం

– విద్య, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్




**కొత్తగూడెం( కలెక్టరేట్), మే 23,సాక్ష్యం న్యూస్ :** జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం వయోవృద్ధుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరం నందు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నపిల్లలకు విద్య ముఖ్యమని,డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్,స్పెషల్ ఎడ్యుకేషన్, ఐ.ఈ.డి.స్కూల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా విద్యాశాఖ,ఐసిడిఎస్ అధికారులు శ్రద్ధ వహించి దివ్యాంగ పిల్లలను గుర్తించి పాఠశాలకు పంపే విధంగా తమ చర్యలు తీసుకోగలరని తెలిపారు. ఆర్.బి.కే.ఎస్.వాహనం ద్వారా చెక్ అప్స్,హెూం విజిట్స్,ఎడ్యుకేషన్,భవిత స్కూల్స్ ద్వారా అలవెన్సులు, స్కాలర్షిప్లు మంజూరు చేస్తారని, వాటిని కచ్చితంగా అమలు చేసేటట్లు చూస్తామని,అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని,బ్యాక్లాగ్ వేకెన్సీస్ నింపుటకు చర్యలు తీసుకుంటామని, యూ.డి.ఐ.డి.కార్డులు మంజూరు చేయుటకు,సదరు సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు పనులు కల్పిస్తామని, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు నందు ర్యాంపులు లేని చోట ర్యాంపులు ఉండేలా చర్యలు తీసుకుంటామనీ,సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా అంత్యోదయ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్లను నియమిస్తామని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వంటి ఇన్సూరెన్స్ స్కీమ్స్ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.జిల్లా వయోవృద్ధుల కొరకు ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని,జిల్లాలోని అన్ని మండలాలలో ఆయుర్వేదిక్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని,వయోవృద్ధులకు సహాయ సహాయ ఉపకరణములు కొరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణలు సంక్షేమ చట్టం ద్వారా వయో వృద్ధులకు రక్షణ కల్పిస్తామని,మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోహిత్ రాజ్ జిల్లా ఎస్పీ, వేణుగోపాల్ అడిషనల్ కలెక్టర్, డి.అనసూర్య ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్,ఎస్.జయలక్ష్మి అడిషనల్ డిఎంహెచ్ఓ,సిహెచ్ రాజేష్ మెప్మా పీడి,జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీ రామ్,జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి,ఈ.ఇందిరా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్,కే. సంజీవరావు జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్,డి మధు ఆర్డీఓ కొత్తగూడెం,డి. దామోదర్ రావు ఆర్డీవో భద్రాచలం,ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఆర్ ఉపేందర్,జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, సిడిపివోలు,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం ఉంచాలి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : మే 23** జనగామ జిల్లా నర్మెట్ట మండలం లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు.. మండలం లోని వెల్దండ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును ( వేసవి శిబిరాన్ని) రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ జి .ఉషారాణి ,జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న , వయోజన విద్య సమన్వయ కర్త విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య మరియు సమ్మర్ క్యాంపు ఇన్చార్జ్ అంజిరెడ్డి శుక్రవారం రోజు సందర్శించారు..ప్రతి విద్యార్థి వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు పేర్కొన్నారు. నర్మెట్ట మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో జరుగుతున్న 5 రోజుల టీచర్ల శిక్షణ కార్యక్రమాలను అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య పర్యవేక్షించారు..ప్రతి టీచర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం పెంచాలని అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి పేర్కొన్నారు.. జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలాంటి వారని వారిపైనే ప్రభుత్వ పాఠశాలలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు.. ఈ సందర్భంగా 2025.26 విద్యా సంవత్సర ప్రభుత్వ నూతన పాఠ్య పుస్తకాలను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకి అందించారు.. ఈ విద్యా సంవత్సరం కి సంబంధించిన స్కూల్ యూనిఫామ్స్ ను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

– ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు



**కొత్తగూడెం( కలెక్టరేట్), మే 23,సాక్ష్యం న్యూస్ :** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలని,వారు పాఠశాల నాయకులుగా ఉపాధ్యాయులకు అకాడమిక్ మార్గదర్శకత్వం వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ నాణ్యమైన విద్యను పిల్లలకి అందించడంలో నిజమైన నాయకులుగా ఎదగాలని సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మనసుపెట్టి పనిచేస్తే సాధించలేని కార్యం ఏది ఉండదని,పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు.అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత,రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి,రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలేజ్ రోడ్ నిర్మాణం చేపట్టాలి



**చర్ల, మే23, సాక్ష్యం న్యూస్ :** బస్టాండ్ ఎదురుగా కాలేజ్ రోడ్డు నిర్మాణం చేయాలని బిఆర్ఎస్ పార్టీ చర్ల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారరు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ భద్రాచలం ఎంఎల్ఏ చర్ల మండల అభివృద్ధి కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చర్ల మండలం ప్రజల ప్రధాన సమస్యలైన డిగ్రీ, ఐటిఐ కాలేజీల నిర్మాణం, ఫైర్ స్టేషన్, అదేవిధంగా మండల ప్రజల జీవనాడి వద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి ప్రధాన సమస్యలను పరిష్కారించాని అన్నారు. చర్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటివరకు ఏమీ చేయలేదని ఇప్పటికైనా మండల ప్రజల ప్రధాన సమస్యలలో ఒకటైన కాలేజీ రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్, మాజీ అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ కోదండరామయ్య, మండల నాయకులు, యూత్ నాయకులు, సూర్యనారాయణ రాజు, సయ్యద్ అజీజ్, దినసరపు భాస్కర్ రెడ్డి, ఎడ్ల రామదాసు, పంజా రాజు, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, మహిళా విభాగం అధ్యక్షురాలు చింతల త్రివేణి, బీసీ సెల్ అధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి కేప గణేష్, ఎస్టి సెల్ కార్యదర్శి కారం కన్నారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కంబత్తిని రాము, యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, టౌన్ కార్యదర్శి కిషోర్, మండల యూత్ నాయకులు ఎన్నమూరి సృజన్, ముత్తవరపు ఫణి కుమార్, ఆలం బ్రహ్మ నాయుడు, సాంబ, సంతపురి సతీష్, కొంగురి సోమరాజు, సిద్ది రాజు, తడికల బుల్లెబాయి, కుక్కడపు సాయి, మెడబట్టిన గోవర్ధన్, కోటి శ్రీకాంత్, పాగా రాంప్రసాద్, సిద్ది సంతోష్, పాగా కిషోర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మూడు టెస్ట్‌లకే బుమ్రా..

**ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నేడు ప్రకటించనుంది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడిన ఆటగాళ్లలో చాలా మంది ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికవ్వనున్నారు. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తున్న కుర్రాళ్లలో కూడా కొంతమందికి సీనియర్ టీమ్‌లో చోటు దక్కనుంది.భారత పేస్ విభాగాన్ని జస్ప్రీత్ బుమ్రా నడిపించనున్నాడు. అయితే టీమ్ సెలెక్షన్‌కు ముందు బుమ్రా..**

బీసీసీఐకి బ్యాడ్ న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో తాను ఐదు టెస్ట్‌లు ఆడలేనని బుమ్రా బీసీసీఐకి సమాచారం ఇచ్చాడని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మూడు టెస్ట్‌ల కంటే ఎక్కువ ఆడలేనని, అందుకు తన శరీరం సహకరించదని బుమ్రా.. సెలెక్టర్లకు స్పష్టం చేసినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడి వెన్ను గాయానికి గురయ్యాడు. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గాయపడిన అతను సుదీర్ఘ కాలం జట్టుకు దూరమయ్యాడు. మళ్లీ ఐపీఎల్ 2025తోనే రీఎంట్రీ ఇచ్చాడు.వెన్ను నొప్పి నేపథ్యంలోనే జస్ప్రీత్ బుమ్రాను టీమిండియా లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటికే బుమ్రా పలుసార్లు వెన్ను గాయానికి గురయ్యాడు. బుమ్రా గత మూడేళ్లుగా టెస్ట్‌ల్లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హిట్ మ్యాన్ గైర్హాజరీలో జట్టును నడిపించి అద్భుత విజయాన్ని కూడా అందించాడు. బౌలింగ్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు.టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇప్పటికే పలు నివేదికలు వెలువడ్డాయి. అయితే శుభ్‌మన్ గిల్ ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌లో లీడర్‌షిప్ గ్రూప్‌లో లేడు. కానీ టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం జింబాబ్వే పర్యటనలో తొలిసారి టీ20 ఫార్మాట్‌లో టీమిండియాను నడిపించాడు. శ్రీలంక పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించాడు. టెస్ట్‌ల్లో గిల్ కెప్టెన్‌గా ఎంపికైతే రిషభ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ దక్కే అవకాశాలు ఉన్నాయి. 2018 నుంచి రిషభ్ పంత్ టెస్ట్‌ల్లో రెగ్యులర్‌గా ఆడుతున్నాడు.



## పంజాబ్ కింగ్స్ లో గందరగోళం

### ఛండీగఢ్ కోర్టులో పిటిషన్ దాఖలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహిస్తున్నాడు. అతడి కెప్టెన్సీలో పంజాబ్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఈసారి టాప్- 2లోనూ నిలిచే ఛాన్స్ ఉంది. ఇంతలో ఆ జట్టులో గందరగోళం ఏర్పడింది. పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి, ఆ జట్టు డైరెక్టర్లు మోహిత్ బుర్మాన్, నెస్ వాడియాపై ఛండీగఢ్ కోర్టులో పిటిషన్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఇద్దరూ సమావేశం నిర్వహించారంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు.మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా ఈ ఇద్దరూ నిబంధనలకు విరుద్ధంగా గత నెల సమావేశం నిర్వహించి, మునీశ్ ఖన్నాను కొత్త డైరెక్టర్‌గా ఎన్నుకున్నారని, ఆ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా అమలు చేయకుండా చూడాలని పేర్కొన్నారు. కంపెనీ చట్టం 2013 ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఈ సమావేశం నిర్వహించారని ప్రీతి తన పిటిషన్‌లో పేర్కొన్నారు.అయితే మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా, ప్రీతి ఈ ముగ్గురు %ఖూఎ% డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లుగా ఉన్నారు. పంజాబ్ కింగ్స్ జట్టు ఈ కంపెనీకి చెందినదే. గతనెల 21న నిర్వహించిన సమావేశంలో ప్రీతితోపాటు మరో డైరెక్టర్ కరణ్ పాల్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే కొత్త డైరెక్టర్‌గా మునీశ్ ఖన్నాను నియమించడాన్ని ప్రీతి వ్యవతిరేకించారు. ఈ క్రమంలోనే ఓనర్ల మధ్య వివాదం ముదిరింది. తాను ఈ మీటింగ్‌కు హాజరైనప్పటికీ ఇది చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేశారని, ఈ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి కోర్టును కోరారు. కాగా, బోర్డులో వివాదాలు చెలరేగినప్పటికీ పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లకు డైరెక్టర్ ప్రీతి జింటా హాజరయ్యారు. జట్టుకు మద్దతుగా నిలుస్తూ ప్లేయర్లను ప్రోత్సహిస్తున్నారు.ఇక ఈ సీజన్‌లో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన పంజాబ్, మరో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. మే 24న జైపూర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో, మే 26న ముంబయి ఇండియన్స్‌తో ఆడనుంది.



## రిటైర్మెంట్‌పై వాళ్ల ఇష్టం, నాకు సంబంధం లేదు

### రోహిత్, విరాట్ రిటైర్మెంట్‌పై గంభీర్

స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండానే టీమ్‌ఇండియా వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సీనియర్ల రిటైర్మెంట్‌పై టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తొలిసారి స్పందించాడు. మరి ఆయన ఏమన్నాడంటే?రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానాలను టెస్టు ఫార్మాట్‌లో భర్తీ చేయడం కష్టమైన పనే అని గంభీర్ పేర్కొన్నాడు. కానీ, యువతరం వస్తుందనే నమ్మకం తనకు ఉందని తెలిపాడు. 'జట్టులో ఇద్దరు సీనియర్లు లేకుండానే ఆడే పరిస్థితి ఏర్పడింది. అయితే కొత్త వాళ్లు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు ఇది మంచి ఛాన్స్. రోహిత్, విరాట్ లేకుండా ఆడటం మాత్రం కాస్త కష్టమైన పనే' అని గంభీర్ ఓ స్పోర్ట్స్ ఛానెల్‌లో పేర్కొన్నాడు.టీమ్‌ఇండియా ఇటీవల స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా లేకపోయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిందని గుర్తు చేశాడు.' ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రా దూరమయ్యాడు. అప్పుడు కూడా నేను ఇదే చెప్పాను. ఎవరైనా ఒకరు దూరమైతే, జాతీయ జట్టుకు ఆడడానకి మరొకరికి ఛాన్స్ లభిస్తుంది. ఆ అవకాశం కోసం ఎదురుచూసే ఇతర ప్లేయర్లు ఉంటారని నేను నమ్ముతా' అని గంభీర్ చెప్పాడు.కాగా, రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటన వాళ్ల వ్యక్తిగత నిర్ణయమని గంభీర్ అన్నాడు. ప్లేయర్లపై ఒత్తిడి తీసుకొచ్చే హక్కు సెలెక్షన్ కమిటీకి, మేనేజ్‌మెంట్‌కు లేదని గంభీర్ స్పష్టం చేశాడు.రోహిత్ రిటైరైన నేపథ్యంలో టీమ్‌ఇండియాకు కొత్త కెప్టెన్‌గా ఎవరు నియమితులవుతారోనని ఆసక్తి నెలకొంది. శుభ్ మన్ గిల్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా పేర్లు ప్రచారంలో ఉన్నాయి. కానీ, మేనేజ్‌మెంట్ ఇంకా ఎవరినీ ఫైనలైజ్ చేయలేదు. ఇక జూన్ 13న ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఒక వార్మప్ సహా ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఈ పర్యటనకు శనివారం జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది.



## మిచెల్ మార్ష్ మెరుపు సెంచరీ

వరుస విజయాలతో ఐపీఎల్ సీజన్ 2025 తొలిస్థానంలో నిలిచి జోరు మీద ఉన్న గుజరాత్ టైటాన్స్‌కు లక్నో సూపర్ జియాంట్స్ ఝులక్ ఇచ్చింది. ప్లేఆఫ్స్‌కు తొలిసారి చేరుకున్న గుజరాత్ లీగ్ మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాల అనంతరం ఒక ఓటమిని చవిచూసింది. ప్లేఆఫ్స్‌కు చేరకపోయినా పరువు నిలబెట్టుకోవాలనే కసితో ఆడిన లక్నో మంచి విజయాన్ని అందుకుంది. 33 పరుగుల తేడాతో ఎల్ఎస్‌జీ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 235 పరుగులు సాధించింది. మిచెల్ మార్ష్ బ్యాట్‌తో దుమ్మురేపడంతో భారీ స్కోర్ సాధ్యమైంది. చివరి రెండో లీగ్ మ్యాచ్‌లో మిచెల్ 64 బంతుల్లో 117 పరుగులతో అదరగొట్టాడు. 10 ఫోర్లతో చెలరేగగా.. 8 సిక్సర్లతో గుజరాత్ బౌలర్లపై విజృంభించాడు. ఓపెనర్ మర్‌క్రమ్ 36 పరుగులు చేయగా.. కెప్టెన్ రిషబత్ పంత్ 16 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్‌కు సహకరిస్తూ నికోలస్ పూరన్ 27 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాది నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్ మార్ష్ బ్యాటింగ్ ముందు గుజరాత్ బౌలర్లు తేలిపోయారు. స్టార్ బౌలర్లు ఉన్నా కూడా లక్నోను పరుగులు తీయకుండా నియంత్రించలేకపోయారు. అర్షద్ ఖాన్, సాయి కిశోర్ మాత్రమే అతికష్టంగా రెండు వికెట్లు తీశారు. లక్నో విధించిన భారీ స్కోర్‌ను గుజరాత్ టైటాన్స్ సాధించలేకపోయింది. 9 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. షారూక్ ఖాన్ అర్ధశతకం మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ సాధించలేకపోయారు. సాయి సుదర్శన్ (21) తక్కువ స్కోర్ చేయగా.. కెప్టెన్ శుభమన్ గిల్ నుంచి కూడా భారీ స్కోర్ రాలేదు. 35 పరుగులకు ఔటవగా.. జోస్ బట్లర్ 33 పరుగులు చేశాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ 22 బంతుల్లో 38 పరుగులతో మెరిశాడు. అర్షద్ ఖాన్ (1), కగిసో రబాడా (2), రషీద్ ఖాన్ (4లి), సాయి కిశోర్ (1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ప్లేఆఫ్స్ చేరకున్నా పరువు నిలుపుకోవాలనే ఉద్దేశంతో బ్యాటర్లు విధించిన స్కోర్‌ను లక్నో బౌలర్లు విజయవంతంగా కాపాడారు. స్కోర్‌ను నియంత్రిస్తూనే వికెట్లు పడగొట్టారు. విల్ రూర్కీ 3 వికెట్లతో టైటాన్స్‌ను చావుదెబ్బ కొట్టగా.. ఆవేశ్ ఖాన్, ఆయుశ్ బదౌనీ తలా రెండు వికెట్లు తీశారు. ఆకాశ్ సింగ్, షాబాద్ అహ్మద్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ప్లేఆఫ్స్‌కు ఎప్పుడో చేరిపోయిన గుజరాత్ టైటాన్స్ లక్ష్య ఛేదనలో కొంత నిర్లక్ష్యం కనిపించింది. ఈ మ్యాచ్ గెలిచినా ఎలాంటి ప్రయోజనం ఉండదనే భావనతో ఎలాంటి పోరాటం చేయలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏమాత్రం అప్రమత్తత లేకపోవడంతో ఓటమి చెందిన గుజరాత్ టైటాన్స్ ట్రోఫీ గెలవాలంటే ఆటపై పూర్తి దృష్టి సారించాల్సి ఉంది. ఫైనల్‌లో తలపడాల్సిన జట్టు ఇలా ఏమరుపాటుతో ఉంటే కప్ చేజారినట్టే.

## ఐపీఎల్‌లో అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్లు



ఐపీఎల్ 2025 లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్ గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మరి కాస్సేపట్లో ముగుస్తోంది. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టు ముంబై ఇండియన్స్. 10 సార్లు ప్లే ఆప్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.

## తొలి క్వాలిఫయర్‌కు నాలుగు జట్లు వ్యూహప్రతివ్యూహాలు

లీగ్ దశ ముగింపు దశకు చేరుకుంటుండటంతో, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో టాప్-టూ ఫినిషింగ్ కోసం టీంలు పోటీ పడుతున్నాయి. టాప్‌లో టూలో చోటు దక్కించుకున్న జట్లకు రెండు అవకాశాలు లభిస్తాయి. అందుకే టాప్‌లో చోటు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు క్వాలిఫయర్ కోసం నాలుగు జట్లు ఎంపికయ్యాయి. ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు అర్హత సాధించాయి. మరి ఈ జట్లలో టాప్ టూలో ఎవరు ఉంటారనే ప్రశ్న ఆసక్తిగా మారింది.



# థగ్ లైఫ్' నాయకుడు కంటే బిగ్గర్ హిట్ అవుతుంది. ఇది నా ప్రామిస్

## మీడియా మీట్ లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్

ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్" ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హై–ఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్ గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్' భారీగా విడుదల చేయబోతోంది. ఈ రోజు మేకర్స్ మీడియా మీట్ నిర్వహించారు.

మీడియా మీట్ లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఒక దర్శకుడిగా మణిరత్నం గారు నాయకుడు సినిమాతో ఎలా అయితే అందరినీ సర్ప్రైజ్ చేశారో.. థగ్ లైఫ్ తో కూడ ఆయన ఆడియన్స్ ని సర్ప్రైజ్ చేయబోతున్నారు. నన్ను ద్రోణాచార్యతో పోల్చారు. కానీ నేను ద్రోణాచార్యుని కాదు. నేను ఇంకా విద్యార్థినే. ఒకరికి నేర్పాలంటే మన ముందు నేర్చుకోవాలి. నేను ఇంకా నేర్చుకుంటూనే ఉన్నాను. మీరు కూడా నాతో పాటు కలిసి నేర్చుకోండి. నేను మణిరత్నం గారి సినిమాలో యాక్ట్ చేయను, జస్ట్ బిహేవ్ చేస్తాను. మేమంతా సినిమా అభిమానులం. సినిమాని ఎప్పుడు కూడా భుజాలపై మోస్తాం. నాజర్ గారు ఆల్‌రౌండర్. మేము ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నాం. ఇంద్రుడు చంద్రుడు సినిమాకి తనికెళ్ల భరణి గారు రాయాల్సింది. కానీ అది కుదరలేదు. ఆయనతో కలిసి మరింత ప్రయాణం చేయాలని ఉంది. ఆయన ఇంకా ఎక్కువ రాయాలని కోరుకుంటున్నాను. శింబు చైల్డ్ వుడ్ నుంచి నేను తన సినిమాలు చూస్తూ ఉన్నాను. నేను కూడా చైల్డ్ యాక్టర్ నుంచి జర్నీ స్టార్ట్ చేశాను. అందుకే మేము ఎంతో కనెక్ట్ అయ్యాం. ఏదైనా సినిమానే మాకు నేర్పింది. నేను అందుకే ఒక సినిమా విద్యార్థిగానే నన్ను నేను చెప్పుకుంటాను. నేను మనసుపెట్టి చేసిన ప్రతి సినిమా గొప్ప విజయాన్ని సాధించింది. థగ్ లైఫ్ మనసుపెట్టి చేసిన సినిమా. అభిరామి మళ్ళీ ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. ఇది ఒక ఫెంటాస్టిక్స్ టీం తో చేసిన సినిమా. గొప్పగా సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇలాంటి సినిమా మళ్లీ మళ్లీ రాదు. అందుకే సినిమాని ప్రమోట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను. ఈ సినిమా నాయకుడు కంటే పెద్ద విజయం సాధిస్తుంది. ఇది నా ప్రామిస్. ఈ సినిమా ఫస్ట్ డే షూటింగ్ అప్పటినుంచి చాలా ఎక్సైట్ మెంట్ ఉంది. ఇప్పటికే కంటిన్యూ అవుతుంది. నేను తెలుగులోనే స్టార్ గా ఎదిగాను. స్టార్ గా నేను పుట్టిన ఇల్లు తెలుగు. అందుకు తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంత మంచి సినిమా మళ్ళీ మళ్ళీ రాదు. అందుకే నా శక్తి వంచన లేకుండా ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. జూన్ 5న సినిమా వస్తోంది. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత మరింత గొప్పగా సెలబ్రేట్ చేసుకుందాం'అన్నారు.

డైరెక్టర్ మణిరత్నం మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. కమల్ హాసన్ గారితో నాయకుడు సినిమా చేశాను. కమలహాసన్ గారితో ఫస్ట్ టైం కలిసి నాయకుడు సినిమా చేశాను. మౌనరాగం సినిమా పూర్తయిన తర్వాత ఇంట్లో కూర్చుని ఉన్నాను. నిర్మాత ముక్తా శ్రీనివాసన్ గారు వచ్చి ఒక క్యాసెట్ చేతిలో పెట్టారు. అది ఒక హిందీ సినిమా. ఆ సినిమాని తమిళ్లో చేయాలని చెప్పారు. నాకు రీమేక్ చేసే ఉద్దేశం లేదు. అయితే ఇదే మాట కమలహాసన్ గారితో చెప్పమన్నారు. నేను వెళ్లి ఆయనకు అదే చెప్పాను. అయితే నువ్వేం చేయాలనుకుంటున్నావో ఆ సినిమా చేద్దామన్న అని చెప్పారు. అలా నాయకుడు సినిమా వచ్చింది. ఈ సినిమా కూడా అలానే జరిగింది. కాల్ చేసి ఇద్దరం కలిసి ఒక సినిమా చేద్దామని చెప్పారు. అలా ఈ సినిమా జర్నీ మొదలైంది. ఆయనతో ఇన్నేళ్ల తర్వాత సెకండ్ సినిమా అవకాశం రావడం ఆనందంగా ఉంది. ఆయనతో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఆయన నాయకుడు సినిమా సమయంలో ఎలా ఉన్నారో.. ఇప్పుడు కూడా అలానే ఉన్నారు. నేను డైరెక్టర్



కాకముందు నుంచి ఆయన్ని చూస్తున్నాను. ఆయనలో ఏ మార్పు లేదు. ఆయన దర్శకుడు ఏమనుకుంటున్నాడో దాన్ని అర్థం చేసుకొని సపోర్ట్ చేసే హీరో'అన్నారు

హీరో శింబు మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. తెలుగు ఆడియన్స్ నాకు చాలా స్పెషల్. నా బిగినింగ్ కెరియర్లో మన్మధ సినిమాకి తెలుగు ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ మర్చిపోలేను.ఒజి సాంగ్ కూడా త్వరలో రాబోతుంది. పవన్ కళ్యాణ్ గారి కోసం పాడటం నిజంగా ఒక డ్రీమ్. థాంక్యూ సో మచ్ మణిరత్నం గారు ఆయన క్రమశిక్షణ, టైమింగ్ అద్భుతం. కమల్ గారితో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్'అన్నారు

సుహాసిని మణిరత్నం మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. నేను ఇక్కడికి వస్తే ఒక పుట్టింటికి వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది. మళ్ళీ మళ్ళీ ఇలాంటి రోజు రాదు. ద బెస్ట్ టాలెంట్ కలిసి ఒక సినిమాతో మీ ముందుకు వస్తున్నారు. ప్రేక్షకుల మీద చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. ఆడియన్స్ కూడా అంత గొప్పగా ఆదరిస్తారని నమ్మకం ఉంది. సినిమాలో అందరూ అదరగొట్టేసారు. ఈ సినిమా కోసం మీలానే జూన్ ఫిఫ్త్ కోసం ఒక ఆడియన్ లాగా ఎదురుచూస్తున్నాను.

హీరోయిన్ త్రిష మాట్లాడుతూ... అందరికి నమస్కారం. నాకు హైదరాబాద్ సెకండ్ హోమ్ ఇక్కడికి ఎప్పుడు వచ్చినా చాలా ఆనందంగా ఉంటుంది. నాకు ఇంత సపోర్ట్ ఇచ్చిన తెలుగు ఆడియన్స్ అందరికీ థాంక్యూ. ఈ సినిమా ఒక బ్యూటిఫుల్ జర్నీ. నేను నాయకుడు సినిమా చూస్తూ పెరిగాను. ఇప్పుడు మణిరత్నం గారు కమలహాసన్ గారితో కలిసి వర్క్ చేసే అవకాశం రావడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది.

అభిరామి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఒక మంచి సినిమా వస్తే తెలుగు ప్రేక్షకులు సపోర్ట్ వేరే లెవల్. మీ ప్రేమకి కృతజ్ఞతలు. ఈ సినిమా నాకు ఒక డ్రీమ్ ప్రాజెక్ట్. మణిరత్నం గారు కమల్ హాసన్ గారు ఏఆర్ రెహమాన్ గారు, శింబు గారు ఇలాంటి లెజెండ్స్ తో వర్క్ చేయడం ఒక డ్రీమ్. ఈ సినిమాతో చాలా విషయాలు నేర్చుకున్నాను. ఒక యాక్టింగ్ స్కూల్ కి వెళ్లి వచ్చిన ఫీలింగ్ ఉంది. మీరందరూ చాలా ప్రేమతో ఈ సినిమా చేసాం. మీరందరూ కూడా థియేటర్స్ లో చూసి సినిమాని సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాను.
యాక్టర్ నాజర్ మాట్లాడుతూ.. ఈ సినిమా కోసం ఒక రోజంతా మాట్లాడొచ్చు. ప్రపంచంలో గ్రేటెస్ట్ యాక్టర్ కమల్ హాసన్. ఇండియన్ సినిమాని మార్చిన దర్శకుడు మణిరత్నం గారు. ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్ గారు.. ఇలా ఒక అద్భుతమైన టీం తో కలిసి వర్క్ చేయడం ఒక డ్రీమ్. 38 ఏళ్ల తర్వాత కమల్ హాసన్ గారితో కలిసి వర్క్ చేయడం ఒక అదృష్టం. ఇది నా జీవితంలో వన్ ఆఫ్ ది గ్రేటెస్ట్ మూమెంట్. తప్పకుండా ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధిస్తుంది. అందరి అంచనాలని అందుకుం టుంది'అన్నారు

యాక్టర్ తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. కమల్ హాసన్ గారి మరో చరిత్ర సినిమా దీపక్ మహల్ లో చూశాను ఆయన్ని చూడడమే ఒక అదృష్టం దగ్గర నుంచి ఆయనతో కలిసి నటించే అవమాశం రావడం మహా అదృష్టంగా భావిస్తున్నాను. లోకనాయకుడు అంటే కమలహాసన్. ఈ సినిమా యావత్ భారత దేశంలో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది'అన్నారు యాక్టర్ అశోక్ సల్వన్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం తెలుగు ఆడియన్స్ ని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. మణిరత్నం గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. మా గురువుగారు కమలహాసన్ గారితో కలిసి నటించడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. ఇది ఒక డ్రీమ్ ప్రాజెక్టు. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు . నిర్మాత సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా నాకు ఇచ్చినందుకు కమల్ సార్ కి మహేందర్ సార్ కి థాంక్యూ. ప్రీవియస్ సినిమాలు రెండు నేనే రిలీజ్ చేశాను. ఆ రెండు కూడా బ్లాక్ బస్టర్ హిట్స్ అయ్యాయి. ఈ ట్రైలర్ సాంగ్స్ చూసిన తర్వాత ఈ సినిమా మెగా బ్లాక్ బస్టర్ అవుతుందని నమ్మకం వుంది. కమల్ సార్ కెరియర్లో బిగ్గెస్ట్ హిట్ అవుతుంది'అన్నారు.

# పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' చిత్రం

యంగ్ టాలెంటెడ్ హీరో కార్తిక్ రాజు డిఫరెంట్ కథలతో ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. కౌసల్యా కృష్ణమూర్తి, అథర్వ లాంటి సినిమాలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న కార్తిక్ రాజు ప్రస్తుతం కొత్త మూవీని ప్రారంభించారు. రీసెంట్ సెన్సేషన్'అనగనగా' ఫేమ్ కాజల్ చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా శ్రీ రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి , రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ (KNR), ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు. 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామా నాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాస రావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా.. హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్ కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు.
అనంతరం దర్శకుడు రాజా దుస్సా మాట్లాడుతూ .. 'ఇదొక పీరియాడి



కల్ మూవీ. హాస్యంతో పాటు ఎమోషనల్‌గానూ ఈ చిత్రం ఉంటుంది. 1980 లో వరంగల్‌లో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నాము. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. కార్తిక్ రాజు, కాజల్ చౌదరి గార్లతో ఈ సినిమా చేస్తుండటం ఆనందంగా ఉంది. మా నిర్మాత గాలి కృష్ణ గారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. ఈ రోజు మా కోసం వచ్చిన సురేష్ బాబు గారు, తమ్మారెడ్డి గారు, భీమనేని శ్రీనివాసరావు గారు, క్రాంతి మాధవ్ గారు, చైతన్య గారికి కృతజ్ఞతలు తెలిపారు' ఇది వరకు దర్శకుడు రాజా దుస్సా హన్సికతో '105 మినిట్స్' అనే ఓ ప్రయోగాత్మక చిత్రాన్ని తీసి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే.
హీరో కార్తిక్ రాజు మాట్లాడుతూ .. '80వ దశకంలో జరిగే కథతో ఈ చిత్రం రాబోతోంది. కాజల్ చౌదరి ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఆమెతో కలిసి నటిస్తుండటం ఆనందంగా ఉంది. మంచి కథను నాకు ఇచ్చిన మా దర్శకుడు రాజా దుస్సా, నిర్మాత గాలి కృష్ణ గారికి థాంక్స్. మున్ముందు మా సినిమా నుంచి మరిన్ని అప్డేట్‌లు వస్తాయ'ని అన్నారు.కాజల్ చౌదరి మాట్లాడుతూ .. 'ఈ చిత్రంలో నటిస్తుండటం ఆనందంగా ఉంది. కథ చాలా బాగుంటుంది. ఇదొక యూనిక్ స్టోరీ. మంచి టీంతో పని చేస్తున్నాను. తెలుగు ప్రేక్షకులు ప్రస్తుతం నా మీద ఎంతో ప్రేమను కురిపిస్తున్నారు. ఈ చిత్రంతోనూ నన్ను ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# జూన్ 6న సంగీత్ శోభన్ మిస్టరీ ఎంటర్‌టైనర్ 'గ్యాంబ్లర్స్' విడుదల

మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో కథానాయకుడిగా అందరి హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న యూత్‌ఫుల్ క్రేజీ హీరో సంగీత్ శోభన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'గ్యాంబ్లర్స్'. ప్రశాంతి చారులింగా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కేసీఆర్ ఫేమ్ రాకింగ్ రాకేష్ పృథ్వీరాజ్ బన్న, సాయి శ్వేత, , జస్వికి, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు ఈ సినిమాను రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫస్టలుక్‌ను శుక్రవారం విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " ఇదొక మిస్టరీ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో కొత్త సంగీత్ శోభన్‌ను చూడబోతున్నారు. ఆయన నటనలోని మరో కోణాన్ని ఆవిష్కరించే చిత్రమిది. చిత్రంలో ఉండే థ్రిల్లింగ్ అంశాలు, ట్విస్ట్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయి. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో అన్ని వర్గాలను అలరించే అంశాలున్నాయి. ఇటీవల కేసీఆర్ చిత్రంతో అందరి ప్రశంసలు అందుకున్న రాకింగ్ రాకేష్ ఈ చిత్రంలో ఓ ముఖ్యపాత్రను పోషిస్తున్నాడు. ఆయన పాత్ర కూడా అందర్ని అలరించే విధంగా ఉంది| అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ " మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో సంగీత్ శోభన్‌కు యూత్‌లు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన గత చిత్రాలకు పూర్తి భిన్నమైన పాత్రను ఆయన ఇందులో చేస్తున్నారు. కొత్తకాన్సెప్ట్‌తో పూర్తి థ్రిల్లింగ్ అంశాలతో రూపొందిన ఈ గ్యాంబ్లర్స్ తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. సంగీత్ శోభన్, ప్రశాంతి చారులింగ, రాకింగ్ రాకేష్ పృథ్వీరాజ్ బన్న, సాయి శ్వేత, జస్వికి, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, మధుసూదన్ రావు, ఛత్రపతి శేఖర్, సూర్య భగవాన్ దాస్ తదితరులు నటిస్తున్నారు.





# 'గుర్తింపు' ఫస్ట్ లుక్ విడుదల

స్వస్తిక్ విజన్స్ సమర్పణలో గంగా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలోకేజేఆర్ హీరోగా తెన్‌పతియాన్ దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోన్న చిత్రం 'గుర్తింపు'. స్పోర్ట్స్ కోర్ట్ డ్రామాగా రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను ఈరోజు రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా 'గుర్తింపు' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.నిర్మాత మహేశ్వర్ రెడ్డి మూలి మాట్లాడుతూ– " పేదరికంలో ఉన్న ఓ వ్యక్తి.. తన కలల్ని నెరవేర్చుకునేందుకు క్రీడా రంగంలో ఎదిగిన తీరు, క్రీడా రంగంలో గుర్తింపు కోసం పడిన శ్రమ, చేసిన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లను అందరికీ కనెక్ట్ అయ్యేలా ఎమోషనల్ డ్రామాగా 'గుర్తింపు' సినిమాను రూపొందిస్తున్నాం. ఇప్పటికి 85 శాతం షూటింగ్ పూర్తయింది. ఇంతకు ముందు మా సంస్థలో శివ కార్తికేయన్ చిత్రాన్ని ' వరుణ్ డాక్టర్' పేరుతో అనువదించి మంచి విజయాన్ని అందుకున్నాం. ఇటీవల అశ్విన్ బాబు హీరోగా 'శివం భజే' చిత్రం నిర్మించాను." అని తెలిపారు.



# మనమంతా కలిసి తెలుగు సినిమాను కాపాడుకోవాలి - నిర్మాత ఎస్ కేఎన్

తెలుగు సినిమా పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో మనమంతా కలిసి సినిమాను కాపాడుకోవాలని అన్నారు నిర్మాత ఎస్ కేఎన్. ఈ రోజు ఆయన డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ఘటికాచలం సినిమా ట్రైలర్ లాంఛ్ లో గెస్ట్ గా పాల్గొన్నారు ఎస్ కేఎన్. ఈ ఈవెంట్ క్యూ అండ్ ఏ లో మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ థియేటర్స్ బంద్, రివ్యూస్, ప్రస్తుతం తెలుగు సినిమా పరిస్థితిపై తనదైన శైలిలో స్పందించి ఆకట్టుకున్నారు ఎస్ కేఎన్. ఆయన స్పీచ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నిర్మాత ఎస్ కేఎన్ మాట్లాడుతూ – ప్రేక్షకులు థియేటర్స్ కు రావడం తగ్గిపోయింది. ఇందుకు టికెట్ రేట్స్, పాప్ కార్న్ ధరలు, వారమంతా ఒకే టికెట్ ధరలు ఉండటం..ఇలా అనేక కారణాలు ఉన్నాయి. వీక్ డేస్ లో ఒక రేట్, వీకెండ్ లో మరోలా టికెట్ రేట్స్ పెట్టుకుంటే ఆడియెన్స్ ను థియేటర్స్ కు ఆకర్షించవచ్చు. ప్రేక్షకుల మీద భారం వేయకుండా వారికి వీలైనంత తక్కువలో ఎలా వినోదం అందిస్తామనేది ఆలోచించాలి. చిత్ర పరిశ్రమలోని గౌరవ పెద్దలంతా ఈ సమస్యల మీద ముందు దృష్టి సారించాలి. ఆడియెన్స్ థియేటర్స్ కు వస్తే ఎగ్జిబిటర్స్ బాగుంటారు. వారి సమస్యలు పరిష్కారమవుతాయి. అందరికీ ఆదాయం లభిస్తుంది. అత్యవసరంగా ఆస్పత్రికి వచ్చిన పేషెంట్ కు ఫేషియల్ చేస్తామని ఎవరూ అనరూ. బతికించాలని ప్రయత్నిస్తారు. ఇబ్బందుల్లో ఉన్న మన తెలుగు సినిమాను బతికించుకునే ప్రయత్నం చేయాలి. ఎవరో ఒకరు అమెరికాలో ఓ పది మంది ఉన్న థియేటర్ లో ఎర్లీ మార్నింగ్ షో చూసి రివ్యూ ఇస్తారు. కానీ నిండుగా ఉన్న థియేటర్ లో ప్రేక్షకుల మధ్యలో సినిమా చూస్తేనే ఆ రియల్ రెస్పాన్స్ తెలుస్తుంది. రివ్యూస్ ను ఎవరూ ఆపలేరు. అది ప్రాక్టికల్ గా సాధ్యం కాదు. కానీ సినిమా ఇండస్ట్రీలో మనమంతా భాగమేనని రివ్యూయర్స్ ఆలోచించాలి. మన సినిమాను బతికించుకునేందుకు మనమంతా ఒక్కటిగా ప్రయత్నించాలి అన్నారు.

# తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా 'థాంక్యూ డియర్' ఫస్ట్ లుక్ లాంచ్!

టాలీవుడ్‌లో యువ కథానాయకుడు ధనుష్ రఘుముద్రి నటించిన 'థాంక్ యూ డియర్' చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్ ఘనంగా జరిగింది. ప్రముఖ సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఈ ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్ లుక్‌ను చూసిన తమ్మారెడ్డి, చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ, ఈ సినిమా ధనుష్‌కు మంచి గుర్తింపు తెస్తుందని, యువ బృందానికి ఆశీస్సులు అందజేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హీరో ధనుష్ మాట్లాడుతూ, 'థాంక్ యూ డియర్' తన రెండో చిత్రమని, తమ్మారెడ్డి లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ తమ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌లో కీలకమైనదని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నిర్మాత పప్పు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం ధనుష్‌కు గొప్ప పేరు తెస్తుందని, తమ్మారెడ్డి లాంటి ప్రముఖులు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం తమకు ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.లైన్ నిర్మాత పుణీత్ రెడ్డి మాట్లాడుతూ, తమ్మారెడ్డి భరద్వాజ లాంటి సినీ పెద్ద ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం సంతోషకరమని, సినిమాను ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని తెలిపారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756